# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం


Follow

పేజీలు 8

గురువారం, జూన్ 1, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఏఈఈ, డీఏవో పరీక్షల్లో మాస్ కాపీయింగ్..



**హైదరాబాద్ సిటీ, మే 31 (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన(టీఎసపీఎస్సీ) ప్రశ్నపత్రాల లీకేజీ.. హైటెక్ మాస్ కాపీయింగ్‌లో అరెస్టైన విద్యుత్తు శాఖ డీఈ రమేశ భారీ కుట్ర రచించినట్లు సిట్ గుర్తించింది. అయితే ప్రశ్నపత్రం లీకేజీ.. లేకుంటే మాస్ కాపీయింగ్ అన్నట్లు లక్ష్యంగా పెట్టుకున్న రమేశ.. టీఎసపీఎస్సీ ప్రకటించిన అన్ని పరీక్షలు పూర్తయ్యేలోపు రూ.10 కోట్లు సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సిట్ వర్గాలు నిర్ధారించాయి. ఆ వివరాలను రమేశ రిమాండ్ రిపోర్ట్‌లో పొందుపరిచాయి. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డీఏవో) పరీక్షలో నలుగురితో, ఏఈఈ పరీక్షలో మరో ముగ్గురితో మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డాడని, ఏఈ ప్రశ్నపత్రాన్ని హైదరాబాద్ కోచింగ్ సెంటర్‌లో 30 మంది అభ్యర్థులకు విక్రయించాడని.. ఈ 37 మంది నుంచి రమేశకు రూ. కోటి దాకా ముట్టినట్లు ఆధారాలను సేకరించింది.



## అవినాష్ రెడ్డికి భారీ ఊరట

**హైదరాబాద్, మే 31, (వాయిస్ టుడే):** వివేక హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల పాటు ఇరు పక్షాల వాదలను విన్న తెలంగాణ ధర్మాసనం ఇవాళ తీర్పు వెల్లడించింది. షరతులతో కూడిన ముందస్తు బెయిల్‌ను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. వివేక హత్య కేసులో

## తప్పుడు సమాచారం ఇచ్చారు

### సునీత లాయర్ పిటీషన్

**న్యూఢిల్లీ, మే 31, (వాయిస్ టుడే):** వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాశ్‌రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ హైకోర్టు కొన్ని షరతులను విధించింది. సీబీఐ విచారణకు సహకరించాలని అవినాశ్‌కు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. జూన్ చివరి వరకూ ప్రతి శనివారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీబీఐ ఎదుట హాజరుకావాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని

- మిగతా 2వ పేజీలో



## వాగుడుకాయలను పట్టించుకోవాల్సిన పనిలేదు

**ఖమ్మం/ రఘునాథపాలెం, మే 31, (వాయిస్ టుడే):** రాజకీయాల్లో వాగుడుకాయల గురించి పట్టించుకోవాల్సిన పనిలేదని, ఎవరో పిచ్చి నాకొ....లు పిచ్చి పిచ్చిగా అవినీతి ఆరోపణలు చేస్తే సహించేది లేదని, తాను సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, ఇప్పటికే రాజకీయాల్లోకి

- మిగతా 2వ పేజీలో

## 11గోశాలలకు 150ట్రాక్టర్ల పశుగ్రాసం

**ఖమ్మం కార్పొరేషన్, మే 31 (వాయిస్ టుడే):** ఎండలు మండుతున్న వేళ.. పశుగ్రాసం లేక అలమటిస్తున్న మూగజీవాలకు పశుగ్రాసాన్ని అందించి మూగజీవాల పట్ల ఉన్న ఉదారతను చాటుకున్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య. తన నియోజకవర్గంలోని రైతుల సహకారంతో సేకరించిన 150ట్రాక్టర్ ట్రక్కుల ఎండువరిగడ్డిని ఎమ్మెల్యే సండ్ర ఖమ్మంలోని 11గోశాలలకు బుధవారం అందించారు. సత్తుపల్లినుంచి భారీ ర్యాలీగా

- మిగతా 2వ పేజీలో

## రియల్ టాక్

### డైలీ KK కాలమ్

స్వరాష్ట్ర ఆకాంక్ష
నెరవేరిన కాంక్ష
ప్రతి ఏడాది జూన్ రెండు
వెలుగు మది నిండా
తొలి, మలిదశ అమరులు
తెలంగాణ త్యాగమూర్తులు
స్థూపాలు గా మిగిలిన ఆనవాళ్ళు
నివాళులు అర్పించే వాకిళ్ళు
“”వలసాధి పత్యం పతనం
స్వపరిపాలన జయకేతనం””””!!!

– కత్తెరశాల కుమారస్వామి
కవి, రచయిత, జర్నలిస్టు



# కారుతో కామ్రేడ్ల కటీఫ్!

బీఆర్ఎస్‌తో పొత్తుకు కమ్యూనిస్టుల గుడ్ బై!

వామపక్షాలు ఆశించే సీట్లలో గులాబీ అభ్యర్థుల ప్రకటన

చివరిదాకా నిరీక్షిస్తే నష్టమేనన్న అంచనాలో కామ్రేడ్లు

పొత్తుపై పునరాలోచిస్తున్నామన్న సీపీఐ నారాయణ

సీపీఎం కూడా అదేబాటలో పయనించే అవకాశాలు!

**బీఆర్ఎస్‌తో కమ్యూనిస్టు పార్టీల పొత్తు మూణ్నాళ్ల ముచ్చటే అయ్యేలా కనిపిస్తోంది. మునుగోడు ఉపఎన్నికలో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చిన వామపక్షాలు ఇక మీదట వారికి దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది.**

**హైదరాబాద్, మే 31, (వాయిస్ టుడే):** కమ్యూనిస్టు పెద్దల మాటలు, కారు పార్టీ నేతల తీరు దీనినే బలపరుస్తున్నాయి. మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు సీపీఐ, సీపీఎం మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. అంతేకాదు.. భవిష్యత్తులోనూ ఆ పార్టీతో కలిసి పనిచేస్తామని ప్రకటించాయి. గులాబీ బాస్ కేసీఆర్ కూడా అవే సంకేతాలు ఇచ్చారు. కానీ, అసెంబ్లీ సాధారణ ఎన్నికలు సమీపిస్తుండగా ఈ పొత్తులపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇందుకు ప్రధాన కారణం వామపక్షాలు ఆశిస్తున్న నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అప్పుడే తమ అభ్యర్థులను ప్రకటిస్తుండడమే. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపన పేరుతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వెళుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్.. అక్కడికక్కడే వచ్చే ఎన్నికలకు ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తున్నారు. ఇందులో పలు నియోజకవర్గాలు వామపక్షాలు కోరుకుంటున్నవి ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో లెఫ్ట్ పార్టీలకు చెప్పకోదగ్గ బలం ఉంది. బీఆర్ఎస్ తో కలిసి పొత్తుగా పోటీ చేస్తే తాము కూడా కొన్ని సీట్లు గెలుచుకోవచ్చన్న అభిప్రాయంతో నిన్నమొన్నటి దాకా కామ్రేడ్స్ ఉన్నారు. పొత్తులపై సీఎం కేసీఆర్ ఒక్కసారి స్పష్టత ఇస్తే తాము క్షేత్ర స్థాయిలో పని చేసుకోవచ్చునని వారు భావించారు. కానీ, కేసీఆర్ నుంచి అలాంటి సంకేతమేదీ రాకపోవడంతో లెఫ్ట్ నేతల ఆలోచనలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత వారు

– మిగతా 2వ పేజీలో

# బ్రాహ్మణ పరిషత్‌కు ఏటా 100 కోట్లు కేటాయిస్తున్నాం

## విప్రహిత ప్రారంభోత్సవ సభలో సీఎం కేసీఆర్



**హైదరాబాద్, మే 31, (వాయిస్ టుడే):** రాష్ట్రంలోని అర్చకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవభవృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రంలోని అర్చకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవభవృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో బ్రాహ్మణుల సంక్షేమాన్ని ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. బ్రాహ్మణ సదనాన్ని ప్రారంభించుకున్న నేటి శుభ సందర్భంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న మరిన్ని నిర్ణయాలను మీ అందరికీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రాహ్మణ పరిషత్ ద్వారా వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవ భృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నాం. ఈ భృతిని పొందే అర్హత వయసును 75 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు తగ్గిస్తున్నాం అని కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 3,645 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తిస్తున్నది అని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో 2,796 దేవాలయాలకు కూడా ధూపదీప నైవేద్యం పథకం విస్తరింపజేస్తాం. దీంతో రాష్ట్రంలో 6,441 దేవాయాలకు ధూపదీప నైవేద్యం కింద నిర్వహణ వ్యయం అందుతుంది. ఈ సందర్భంగా మరో శుభవార్త కూడా మీతో పంచుకుంటున్నాను. ఇప్పటి వరకు ధూపదీప నైవేద్యం పథకం కింద దేవాలయాల నిర్వహణ కోసం అర్చకులకు నెలకు రూ. 6 వేల చొప్పున ప్రభుత్వం అందిస్తున్నది. ఈ మొత్తాన్ని రూ. 10 వేలకు పెంచుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ నిర్ణయం మీ అందరిని ఎంతో సంతోషపెడుతుందని భావిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. వేద పాఠశాలల నిర్వహణ



## నిజామాబాద్‌లో ఆసక్తికర సీన్

**నిజామాబాద్, మే 31, (న్యూస్ పల్స్):** నిజామాబాద్‌లో ఎవరూ ఊహించని ఆసక్తికర సన్నివేశం జరిగింది. ఎప్పుడూ ఉప్పు నిప్పులా ఉండే నేతలు ఎదురుపడి పలకరించుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒకరినొకరు పలకరించుకున్నారు. అసలే ఢిల్లీ లిక్కర్ కేసులో తరచూ ఈమధ్య బండి సంజయ్ కల్వకుంట్ల కవితను తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. తాజాగా వీరు ఒకరినొకరు పలకరించుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గణేష్‌తోపాటు బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బండి సంజయ్‌కు పరిచయం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య గృహప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఈ ఆసక్తికర సన్నివేశం కనిపించింది.

## వరంగల్ కాంగ్రెస్‌లో పోరు



**వరంగల్, మే 31, (న్యూస్ పల్స్):** కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురా లిగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవం లో ఆ పార్టీ నాయకుల మధ్య ఉన్న విభేదా లు మరోసారి బయటపడ్డాయి. ఇరువర్గా లకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అంగీలు చింపు కుని, చెప్పులతో కొట్టుకున్నారు. రెండు వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్ కార్యక ర్తలు కొట్లాట కు దిగారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని అబ్బస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

- మిగతా 2వ పేజీలో

## రేపు సోనియా చిత్రపటానికి పాలాభిషేకం: వీహెచ్

**హైదరాబాద్, మే 31 (వాయిస్ టుడే)::** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండల స్థాయుల్లో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకాలు చేయనున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హన్మంతరావు వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జూన్ 2 నుంచి 20 రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తూ ఎలా మోసం చేస్తున్నాయన్నది ప్రజలకు వివరిస్తామన్నారు.

# హరీష్ వర్సెస్ విజయశాంతి





**హైదరాబాద్, మే 31, (వాయిస్ టుడే):** బీజేపీ చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన చిట్‌చాట్ కామెంట్స్ తీవ్ర దుమారాన్నే రేపుతున్నాయి. పార్టీలో తీవ్ర చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. అంతర్గతంగా రగిలిపోతున్న వాళ్లు కొందరైతే... ఇప్పుడు నేరుగా ట్విట్టర్‌లోనే విమర్శలు మొదలయ్యాయి. ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్‌ను మంత్రి హరీష్‌రావు ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలపై విజయశాంతి ఫైర్ అయ్యారు. దుబ్బాక, జీహెచ్ఎంసీ, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. చేరికల కమిటీతో వచ్చాయా ప్రజల విజ్ఞతతో వచ్చాయా అని ట్వీట్ చేశారు. బీజేపీని నిరంతరం గెలిపిస్తున్నది ప్రాణమిచ్చే కార్యకర్తల త్యాగాలు, నమ్మే ప్రజల విశ్వాసాలు, రక్తమిచ్చే హైందవ ధర్మశ్రేణుల పోరాటాలు మాత్రమేనన్నారు. చేరికల కమిటీ పేరు చెప్తూ, చిట్ చాట్‌లను ప్రస్తావిస్తూ చేస్తున్న బీజేపీ వ్యతిరేక విమర్శల ప్రచారం ఎన్నటికి నిలవదు హరీష్ అంటూ వాగ్బాణాలు సంధించారు. విజయశాంతి టార్గెట్ హరీష్‌రావులా కనిపిస్తున్నప్పటికి ఆమె మెయిన్‌గా టార్గెట్ చేసింది మాత్రం ఈటలనే అనే టాక్ బలంగా వినిపిస్తోంది. చేరికల కమిటీతో ఓట్లు రాలవని చెప్పకనే చెప్పారామె. అన్ని పార్టీల్లో కేసీఆర్ కోవర్టులు ఉన్నారని గతంలో ఈటల కామెంట్స్ చేశారు. వాళ్లెవరో చెప్పాలని విజయశాంతి నిలదీశారు. అప్పటి నుంచి వీళ్లిద్దరి మధ్య విభేదాలు నడుస్తున్నాయి. అది ఇప్పుడు ముదిరిందనే టాక్ ఉంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు ఇద్దరూ బీజేపీలో చేరడం కష్టమేనని రెండు రోజుల క్రితం ఈటల రాజేందర్ అన్నారు.. హైదరాబాద్ లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సంసందర్భంగా ఆయన వారితో చర్చల గురించి వివరించారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలంగా

– మిగతా 2వ పేజీలో

## రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై సెటైర్లు



**న్యూఢిల్లీ, మే 31, (వాయిస్ టుడే):** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఇటీవలే కర్ణాటక ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆ పార్టీ విజయం సాధించింది. ఆ తరవాత రాహుల్ తొలిసారి విదేశీ పర్యటనకు వెళ్లారు. గతంలో ఆయన లండన్‌కు వెళ్లి అక్కడ మోదీ సర్కార్‌పై విమర్శలు చేయడం వివాదాస్పదమైంది. ఈ సారి అమెరికా వెళ్లడం వల్ల మళ్లీ ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేస్తారోనన్న ఆసక్తి నెలకొంది. ఊహించినట్టుగానే మరోసారి మోదీ సర్కార్‌పై సెటైర్లు వేశారు రాహుల్. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. ప్రధాని మోదీ ప్రతిష్ఠ తగ్గిపోతోందని వెల్లడించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, విద్యారంగంలోని సమస్యలు తీర్చలేకపోతున్నారని

- మిగతా 2వ పేజీలో

## బీజేపీ నేతలు కౌంటర్



**న్యూఢిల్లీ, మే 31, (వాయిస్ టుడే):** అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై సెటైర్లు వేయడంపై బీజేపీ నేతలు మండి పడుతున్నారు. విదేశాల్లో భారత్ గురించి తక్కువ చేసి మాట్లాడడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గతంలో లండన్ పర్యటనలో రాహుల్ చేసిన వ్యాఖ్యలే పెద్ద దుమారం రేపాయి. కేంద్రమం త్రులంతా వరుస పెట్టి కౌంటర్‌లు ఇచ్చారు. ఇప్పుడు కూడా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందించారు. విదేశీ పర్యటనల్లో భారత్‌ని కించపరిచి మాట్లాడే వైఖరి ఇంకా మారలేదని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ “భారత్‌ని” ఓ దేశంలా పరిగణించడం లేదని విమర్శించారు. అంతర్జాతీయంగా

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం 1 జూన్2023

# కారుతో కామ్రేడ్ల కటీఫ్!

(మొదటి పేజీ తరువాయి)

మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. కర్ణాటకలో తాము కాంగ్రెస్ కు 212 స్థానాల్లో మద్దతిచ్చామని నారాయణ అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పొత్తులపై పునరాలోచన చేస్తున్నామని తెలిపారు.

**4న సీపీఐ ప్రజాగర్జన...**

బీఆర్ఎస్ తో పొత్తు అంశంపై తాడో పేడో తేల్చుకోవాలని సీపీఐ నిర్ణయించుకుంది. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో ఈ నెల 4న కొత్తగూడెంలో సీపీఐ ప్రజా గర్జన పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించనుంది. పోడు భూములు, కాంట్రాక్టు ఉద్యోగులు వంటి పలు వర్గాల సంక్షేమం, అభివృద్ధిని ఈ కార్యక్రమం ద్వారా డిమాండ్ చేయనుంది. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం తీరును వివరించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు సీపీఐ జాతీయ నాయకులు తరలి రానున్నారు. ఈ సభలోనే బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకున్న విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపొందడం వల్ల కూడా వామపక్షాలకు ధైర్యం వచ్చినట్లు కనిపిస్తోంది. దాదాపుగా తెలంగాణలోనూ కాంగ్రెస్ తో కలిసి పపని చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సీపీఎం కూడా అదే బాటలో నడిచే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. మరి కేసీఆర్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# హరీష్ వర్సెస్ విజయశాంతి

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. బిజెపి లేదు. పొంగులేటి, జూపల్లితో నేను రోజూ మాట్లాడుతున్నాను. వారే నాకు రివర్స్ కౌన్సెలింగ్ ఇస్తున్నారు. బిజెపిలో చేరేందుకు వారికి కొన్ని ఇబ్బందులున్నాయని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరకుండా మాత్రమే ఆపగలిగానని.. కానీ బీజేపీలోకి తీసుకు రాలేకపోయానని ఈటల చెప్పుకొచ్చారు. దీంతో పొంగులేటి, జూపల్లి ఇద్దరూ కూడా కాంగ్రెస్ లో చేరనున్నట్లు పరోక్ష సంకేతాలు ఇచ్చినట్లయింది..వేర్వేరు పార్టీల నుంచి బీజేపీలో చేరిన వాళ్లు కూడా ఉక్కపోతకు గురి అవుతున్నారని టాక్ బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరుతామని టిక్కెట్లు కేటాయించాలని ఇద్దరు మాజీ ఎంపీలు ఆ పార్టీని సంప్రదించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అంశం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే దగ్గర ఉందని..ఆయన ఆమోద ముద్ర వేస్తే కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అంటున్నారు. నిజానికి ఆ ఇద్దరు ఎంపీలు స్వతహాగా బీజేపీ నేతలు కారు. పార్టీలు మారి బీజేపీలోకి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీ గట్టిగా టార్గెట్ చేస్తుందని..గెలిచే పార్టీ అనే నమ్మకంతో చేరారు. ఇప్పుడా నమ్మకం చెదిరిపోవడంతో వారు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అంటున్నారు.కర్ణాటక ఎన్నికల తర్వాత బీజేపీలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అప్పటి వరకు బలం అనుకున్న పార్టీయే భారంగా ఉంటోందని పార్టీ నేతలు చెబుతున్నారు. పైకి కనిపించేంత సీన్ లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# వరంగల్ కాంగ్రెస్‌లో పోరు

(మొదటి పేజీ తరువాయి)

ఈ గొడవ జరిగింది.బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రెండు వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు గొడవకు దిగారు. ఓ నేతను వేదికపైకి పిలిచే సమయంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వారు గొడవకు దిగారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇరు వర్గాల నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. వేదికపైకి వెళ్లే సమయంలో ఓ నేతను కులం పేరుతో ప్రత్యర్థి వర్గానికి చెందిన మరొకరు దూషించడంతో గొడవ మొదలైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు నాయకుల మధ్య వ్యక్తిగత విభేదాల కారణంగానే గొడవ జరిగినట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవిని కొండా మురళి– సురేఖ దంపతులు తమ వర్గానికి చెందిన వారికే కట్టబెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేశారు. అయితే పార్టీ నాయకత్వం మాత్రం ఎర్రబెల్లి స్వర్ణను ఎంపిక చేసి అధ్యక్ష బాధ్యతలు ఆమెకు అప్పగించింది. ఈ విషయంపై తమకు సహకరించాలని కొండా మురళీ– సురేఖ దంపతులను ఎర్రబెల్లి స్వర్ణ దంపతులు కలిసి కోరినట్లు స్వర్ణ వర్గీయులు చెబుతున్న మాట. ఇందుకు కొండా దంపతులు కూడా అంగీకరించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆ వర్గం నాయకులు చెబుతున్నారు. దీంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన ఎర్రబెల్లి స్వర్ణ.. కొండా దంపతుల ఇంటికి వెళ్లి కలవలేదని, ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పిలవలేదని కొండా వర్గీయులు ఆందోళనకు దిగినట్లు మరో వర్గం వారు చెబుతున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని అది కాస్త గొడవకు దారి తీసిందని వెల్లడిస్తున్నారు. ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవంలో కావాలనే కొందరు గొడవకు దిగినట్లు మరోవర్గం వారు ఆరోపిస్తున్నారు. ఇష్టారీతిగా కొట్టారని చెబుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం కాస్త రసాభాసగా మారడంతో ఎర్రబెల్లి స్వర్ణ భర్త రాజేశ్వరరావు ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తోంది. గొడవకు దిగిన కార్యకర్తల అంతు చూస్తా అంటూ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. వరంగల్ అధ్యక్షురాలు, పీసీసీ సభ్యులు సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరిపై ఒకరు పిడిగుద్దులతో దాడి చేసుకోవడం, చొక్కాలు చింపుకుని, చెప్పులతో కొట్టుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# వాగుడుకాయలను పట్టించుకోవాల్సిన పనిలేదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి రూ.కోట్లలో పోగొట్టుకున్నానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఉద్ఘాటించారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడిలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన ఆయన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు తనపై చేస్తున్న అవినీతి ఆరోపణలకు ఘాటుగా స్పందించారు. ఖమ్మం తాను పుట్టిన గడ్డ అని, తాను ఎవరి దగ్గర ఏమీ ఆశించలేదని, ప్రజల కోసం రాజకీయంచేశానని, ఏ ఎన్నికలైనా తానే సొంతంగా ఖర్చు పెట్టుకున్నానని, తనకు సంపాదనలో ఔట్ గోయింగే తప్ప ఇనకమింగ్‌లేదన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రజల కోసం రూ. 2కోట్లు సొంత డబ్బులు ఖర్చు చేసి నిత్యావసరాలు అందించానని, కాంగ్రెస్ వారు కనీసం కాకరకాయ కూడా పంచలేదని, ఇప్పుడు తమను విమర్శిస్తూ కాంగ్రెసలోకి పోతున్న వారు శానిటైజర్లు మాత్రమే ఇచ్చారని, ఒక్కరి ఆకలి కూడా తీర్చలేదని మండిపడ్డారు. తాను రెమ్‌డెసివిర్ ఇంజక్షన్లు, ఆక్సిజన్ సిలిండర్లు అందించడంతో పాటు తన మమత ఆసుపత్రితో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా వందలాది మంది ప్రాణాలు కాపాడిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఖమ్మం అభివృద్ధి జరిగిందంటే అది బీఆర్ఎస్ వల్లేనని, గత ఎన్నికల్లో చెడుగాలి వల్ల ఖమ్మం జిల్లాలోని పది నియోజకవార్గల్లో తొమ్మిది ఓడిపోయినా ప్రజల దయతో తానొక్కడినే గెలిచానన్నారు. కేసీఆర్ చొరవతో ఖమ్మాన్ని ఇంత అభివృద్ధి చేస్తుంటే కొందరికి కడుపునొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఇక పార్టీలో ఉన్నప్పుడు ఖమ్మంజిల్లాలో ఒక్కసీటు కూడా గెలిపించలేకపోయిన వారు.. ఇప్పుడు కేసీఆర్‌ను గద్దెదించుతామంటూ రంకెలు వేస్తున్నారని, ఉమ్మడిజిల్లా నుంచి ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనీయనంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్నాడని పొంగులేటిని ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు. డబ్బుతో ప్రజల ఆత్మాభిమానాన్ని ఎవరూ కొనలేరన్నారు. ఎవరెన్ని ప్రగల్భాలు పలికినా కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఓటుకు నోటుకేసులో దొంగలుగా ఉన్నవారు కాంగ్రెస్ పేరుతో ముందుకొస్తున్నారని, వారికి నైతికతలేదని మండిపడ్డారు. బీఆర్ఎసకు కాంగ్రెస్ ప్రత్యామ్నాయం కానేకాదని, వారికి పోటీచసేందుకు 50చోట్ల అభ్యర్థులే లేరని, ఉన్నచోట ఎవరు అభ్యర్థో కూడా తెలియదన్నారు. బీజేపీ విఫలం కావడం వల్లే కర్ణాటకలో కాంగ్రెసకు ఓట్లువేశారని, ఆపరిస్థితి తెలంగాణలో లేదని, కాంగ్రెస్ ఆశలు గల్లంతేనన్నారు.

# 11గోశాలలకు 150ట్రాక్టర్ల పశుగ్రాసం

(మొదటి పేజీ తరువాయి)



ఖమ్మం వరకు ట్రాక్టర్లతో వచ్చిన సండ్రకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం అదనపు కలెక్టర్ మధుసూదనరావు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రెండుకిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించగా.. ఎంపీ వద్దిరాజు ట్రాక్టర్ నడిపారు. ఆ తర్వాత ఖమ్మం ఖానాపురం గోశాలలో సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మి దంపతుల తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచ్రంద్ర తది తర నాయకులు ప్రత్యేక పూజలు చేసి.. 11 గోశాలలకు పశుగ్రాసాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ అన్నదానం మాదిరి గానే మూగజీవాలకు పశుగ్రాసం అందించ డం పుణ్యకార్యమని, గోవులను పవిత్రంగా పూజించడం సంప్రదాయంగా వస్తోంద న్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ప్రారంభ సందర్భంలో గోవులకు పశుగ్రాసంపంపిణీ చేశామని, టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ సీఎంగా ఉన్నప్పుడు టీటీడీ సభ్యుడిగా అవకాశం వచ్చిందని, అప్పుడు ఖమ్మంలోని గోశాల సందర్శనకు వచ్చిన ప్పుడు పశు గ్రాసం కోసం పశువులు పడుతు న్న బాధలు చూసి బాధేసిందని, అప్పటి నుంచి ఏటా జిల్లాలో పశుగ్రాసం అవసరం ఉన్న ప్రతి గోశాలలకు పశుగ్రాసం అంది స్తున్నామన్నారు. రైతులు స్వచ్ఛందంగా గడ్డిని గోవుల కోసం అందించడం ఒక బృహత్తర కార్యక్రమని, నోరులేని మూగజీ వాల ఆకలి తీర్చడం ఒక మహాసంకల్పంతో కూడుకున్నదన్నారు. గోదావరి వరదల సమయంలో కూడా గ్రాసం కోసం అలమటిస్తున్న భద్రాచలం గోశాలలోని మూగజీవాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు పశుగ్రాసం అందించామన్నారు. కార్యక్రమంలో భాగస్వాములైన రైతులకు ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంస్ ఛైర్మన రాయల శేషగిరిరావు పాల్గొన్నారు.

# అవినాష్ రెడ్డికి భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ బెయిల్ పిటిషన్‌పై పది రోజుల నుంచి హైడ్రామా నడుస్తోంది. సుప్రీంకోర్టు వరకు వెళ్లిన అవినాష్ ముందస్తు బెయిల్ కోసం పోరాడారు. సీబీఐ వాదనలతో ఏకీభవించిన తెలంగాణ హైకోర్టు అవినాష్‌కు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు సీబీఐ దీనిపై ఏం చేస్తుందో చూడాలి. వివేక హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్‌సీపీ ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో సుదీర్ఘ వాదనలు జరిగాయి. కేసు దర్యాప్తులో అవినాష్ ఎక్కడ సహకరించడం లేదని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారని సీబీఐ తరపున న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. హత్యకు మూడు నెలల ముందే కుట్ర జరిగిందని వివరించారు. రాజకీయ కోణంలోనే హత్య జరిగిదని పేర్కొన్నారు. ఏ ఆధారాలతో అవినాష్‌పై అభియోగాలు మోపుతున్నారని సీబీఐ హైకోర్టు వెకేషన్ బెంచ్ ప్రశ్నిస్తే... ఓ సీల్డ్ కవర్‌లో సాక్షుల వాంగ్మూలాలను సమర్పించారు. ప్రస్తుత దశలో పిటిషనర్‌కు ఆ వివరాలు ఇవ్వలేమని సీబీఐ చెప్పేసింది. ఓ కీలక సాక్షి ఇందులో ప్రధానమని వెల్లడించింది. హత్య జరిగిన రోజున నిందితుడు అవినాష్ ఇంట్లో ఉన్నారని ఎలా చెప్తారని ప్రశ్నించింది కోర్టు. ఆధారాల సేకరణ ఎందుకు



ఆలస్యమైందని క్వశ్చన్ చేసింది. లోక్ సభ అభ్యర్థిగా అవినాష్‌ను అనధికారికంగా ముందే ప్రకటించారు కదా ఆయన్ని అందరూ సమర్థిస్తున్నారు కదా అని కోర్టు ప్రశ్నించింది. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే మేనేజ్ చేసి ఉండొచ్చుకదా... హత్య చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని కోర్టు క్రాస్ ఎగ్జామిన్ చేసింది. గదిలో రక్తం తుడిస్తే ఏమవుతుందని కోర్టు ప్రశ్నించింది. శరీరంపై గాయాలు ఉంటే అది హత్య అని తెలుస్తుంది కదా అని అనుమానం వ్యక్తం చేసింది. హత్య అని తెలిసినప్పుడు రక్తపు మరకలతో అవసరం ఏముంటుందని అడిగింది. అవినాష్ వాట్సాప్ డేటా తీసుకున్నారా అని కోర్టు అడిగింది. ఏ 1 వాట్సాప్ డేటా తీసుకున్నారా అని అడిగింది. దీనికి సమాధానం చెప్పిన సీబీఐ... చాట్ చేయలేదని గంగిరెడ్డి చెప్పారని పేర్కొంది.మరి తెల్లవారు జామున అవినాష్ ఎవరితో చాట్ చేశారని అడిగింది. అది ఆయన ఫోన్ స్వాధీనం చేసుకుంటే తెలుస్తుందని సమాధానం చెప్పింది. ఐపీడీఆర్ ద్వారా వాట్సాప్ కాల్ గురించి మాత్రమే తెలుస్తుందని చెప్పింది. ఆ టైంలో ఎవరెవరి వాట్సాప్ యాక్టివ్‌లో ఉందని కోర్టు అడిగింది. ఇంత కీలకమై కేసులో అవినాష్ ఫోన్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించింది తెలంగాణ హైకోర్టు. 27న ఈ వాదనలు జరిగిన తర్వాత ఆయనకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. బుధవారం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సీబీఐని ఆదేశించింది. 31 తుది తీర్పు వెల్లడిస్తామని పేర్కొంది. ఇవాళ(బుధవారం) అవినాష్‌కు ముదస్తు బెయిల్ ఇస్తూ ఫైనల్ తీర్పు చెప్పేసింది.

# అవినాశ్ తప్పుడు సమాచారం ఇచ్చారు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు అవినాశ్ రెడ్డికి స్పష్టం చేసింది. మరో వైపు వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. తన తల్లికి ఆరోగ్యం బాగోలేదని అవినాష్ తరుపు న్యాయవాది చెప్పారని.. ఒకవేళ అనారోగ్యం గురించి తప్పైతే చర్యలు తీసుకోవాలని గత విచారణలో అవినాష్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ రోజు కోర్టులో వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. అవినాష్ తల్లికి ఎలాంటి సర్జరీ జరగలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చినందున అవినాష్ న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని సునీత తరపు లాయర్ మెమో వేశారు కీలక సాక్షి వాంగ్మూలాన్ని సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సీబీఐ సమర్పించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాబాయి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఇప్పటికే సీబీఐ సంచలన విషయాన్ని కోర్టు ముందు వెల్లడించింది. తెలంగాణ హైకోర్టులో వాదనల సందర్భంగా.. తమ వద్ద ' రహస్య సాక్షి ' వాంగ్మూలం ఉందని సీబీఐ తెలిపింది. ఈ రహస్య సాక్షి ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో వివేకా హత్య వెనుక విస్తృత రాజకీయ కుట్ర ఉందని బట్టబయలైందని సీబీఐ పేర్కొంది. హత్య వెనుక రాజకీయ కారణాలు తప్ప మరే ఇతర కోణాలు లేవనే వాదనకు ఈ స్టేట్‌మెంట్‌తో తిరుగులేని బలం చేకూరిందని సీబీఐ వాదించింది. భద్రత దృష్ట్యా ఈ సాక్షి పేరు ఇప్పుడు వెల్లడించలేమని.. త్వరలో సప్లిమెంటరీ చార్జిషీట్‌లో ఈ వాంగ్మూలాన్ని వెల్లడిస్తామని సీబీఐ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. అంతగా కావాలంటే సీల్డ్ కవర్‌లో స్టేట్‌మెంట్ సమర్పిస్తామని, అయితే ఈ విషయం అత్యంత రహస్యం అయినందు అవినాశ్‌రెడ్డి న్యాయవాదులకు ఎట్టి పరిస్థితుల్లో తెలియరాదని పేర్కొన్నారు. గతంలోనూ సాక్షుల పేర్లు వెల్లడించిన తర్వాత వారు మారిపోవడమో.. చనిపోవడమో జరిగిందని పేర్కొన్నారు. హైకోర్టుకు కీలక సాక్షి వాంగ్మూలాన్ని సీల్డ్ కవర్‌లో సమర్పించింది.మరో వైపు హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ ను సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సీబీఐ నిర్ణయించుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో వెనుకడుగు వేయకుండా పోరాడుతున్న వివేకా కుమార్తె సునీతారెడ్డి మాత్రం సుప్రీంకోర్టుకు వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. గంగిరెడ్డి బెయిల్ విషయంలో ఆమెసుప్రీంకోర్టులో పోరాడి బెయిల్ రద్దు చేయించారు. ఇప్పటికే అవినాష్ రెడ్డి పిటిషన్ల విషయంలో హైకోర్టు స్పందించిన తీరుపై రెండు సార్లు సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కారణం ఏదైనా.. సుప్రీంకోర్టుకు సీబీఐనో.. సునీత రెడ్డినో పిటిషన్ వేసి.. విచారణ పూర్తయ్యే వరకూ.. అవినాష్ రెడ్డికి ఊరటే.. ఆయన బెయిల్ పై ఉండొచ్చు.

# రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై సెటైర్లు

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. వాటన్నింటినీ పక్కదోవ పట్టించి పార్లమెంట్‌లో సెంగోల్‌పై అందరూ మాట్లాడుకునేలా చేశారని విమర్శించారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో భారతీయులతో మాట్లాడారు. రాజ్యసభ, లోక్‌సభలో సీట్లు పెరిగే అంశంపైనా తన అభిప్రాయాలు వెల్లడించారు. "మీ మనసుల్లో విద్వేషం, కోపం, గర్వం ఉండి ఉంటే బహుశా మీరంతా బీజేపీ మీటింగ్‌లో కూర్చుని ఉండేవారేమో" అని పరోక్షంగా బీజేపై సెటైర్లు వేశారు. ఇదే సమయంలో భారత్ జోడో యాత్ర గురించి కూడా ప్రస్తావించారు. "భారత్ జోడో యాత్రలో దేశమంతా కలిసి నాతో నడిచింది. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. తమ ప్రేమాభిమానాలు చూపించారు. అప్పుడే అనిపించింది. ఇన్ని విద్వేషాల మధ్య ఇంత ప్రేమ దొరకడం గొప్ప విషయం అని. భారత్ జోడో యాత్రను మోదీ సర్కార్ అడ్డుకోవాలని చూసింది. కానీ...వాళ్లు అనుకున్నది సాధ్యం కాలేదు. ఆ యాత్ర ప్రభావం పెరుగుతూ వచ్చిందే తప్ప ఎక్కడా తగ్గలేదు. బీజేపీ ఆర్ఎస్ఎస్ అధీనంలో ఉన్న ప్రజల్ని ప్రేమ వైపు మళ్లించాలనే లక్ష్యంతోనే జోడో యాత్ర మొదలు పెట్టాం." కేంద్ర దర్యాప్తు సంస్థల్ని బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఫైర్ అయ్యారు రాహుల్ గాంధీ. ఆ సంస్థలతో దాడులు చేయిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. దేవుడి కన్నా తానే గొప్ప అని మోదీ ఫీల్ అవుతుంటారని సెటైర్లు వేశారు. "కొంత మంది ఉంటారు. వాళ్లకు అన్నీ తెలుసని, మేధావులని భావిస్తుంటారు. ఎంతంటే...దేవుడి కన్నా ఎక్కువ తమకే తెలుసని అనుకుంటారు. మోదీ అలాంటి వ్యక్తుల్లో ఒకరు. ఒకవేళ దేవుడు వచ్చి మోదీ పక్కన కూర్చున్నా...ఆయనకు కూడా ఉపదేశాలు చేస్తారు. ఈ విశ్వమంతా ఎలా పని చేస్తోందో దేవుడికే చెబుతారేమో. నేను చెప్పేది నిజమే అనుకుంటున్నా"

– రాహుల్ గాంధీ,
కాంగ్రెస్ సీనియర్ నేత

# బీజేపీ నేతలు కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

క్రెడిబిలిటీ సంపాదించుకున్న భారత్ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేందుకే రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రధాని మోదీకి ఉన్న పాపులారిటీని చూసి కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని అన్నారు. "కాంగ్రెస్‌కి భారత్ ఓ దేశంలానే కనిపించడం లేదేమో. పదేపదే విదేశాల్లో ఇలా తక్కువ చేసి మాట్లాడుతున్నారు. ఈ విషయంలో ఆయన వైఖరి ఏమీ మారలేదు. 80ల్లో మన దేశంలో దళితులకు, వెనకబడిన వర్గాలకు ఎలాంటి న్యాయమూ జరగలేదు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీయే దేశాన్ని ఏలింది. ప్రజల్ని బానిసలుగా భావించింది. కానీ... మేం అందుకు భిన్నంగా ప్రజలంతా గర్వపడేలా పరిపాలన కొనసాగిస్తున్నాం. రాహుల్ మాత్రం విదేశాలకు వెళ్లి భారతీయులను, భారత దేశాన్ని అవమానిస్తున్నారు. ఇప్పటి వరకూ ప్రధాని నరేంద్ర మోదీ 24 మంది ప్రధాన మంత్రులను కలిశారు. అధ్యక్షులతో భేటీ అయ్యారు. 50 సార్లు కీలక సమావేశాలు నిర్వహించారు. ఆస్ట్రేలియా ప్రధాని మోదీని బాస్ అని సంబోధించారు. రాహుల్ గాంధీ ఇది తట్టుకోలేకపోతున్నారు"రాహుల్ కామెంట్స్‌పై మరో బీజేపీ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ కూడా ఫైర్ అయ్యారు.

# మోడీ విజయాలపై ఇంటింటికి ప్రచారం

**తిరుపతి, మే 31, (వాయిస్ టుడే):** దేశంలో తొమ్మిదేళ్ల నరేంద్ర మోదీ పాలన సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతోందని ఏపీ బీజేపీ ప్రదాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. తొమ్మిది ఏళ్ల ప్రదాని మోదీ పరిపాలనా విజయాలపై ఇంటింటికి ప్రచారం చేసే నెల రోజుల కార్యక్రమాన్ని తిరుపతిలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. నరేంద్ర మోదీ పాలనలో దేశం సశ్యశ్యామలమవుతుందన్నారు. ఏపీలో అమలు అవుతున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు నిధులు కేంద్రం నుంచే వస్తున్నాయని కానీ ప్రభుత్వం స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకుంటోందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరిస్తామ న్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన విజయాలు, ఏపీకి చేసిన మేళ్లపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణను బీజేపీ అమలు చేస్తోంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేకంగా ప్రచా ర కమిటీ ఈ ప్రచార బాధ్యతను తీసుకుంది. జూన్ 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ప్రధానంగా దేశం సాధించిన పురోగతి, అంత ర్జాతీయ స్థాయిలో దేశానికి వచ్చి న పేరు ప్రతిష్టలు, ఏపీకి వివిధ ప్రాజెక్టుల రూపంలో ఇచ్చి న రూ.లక్షల కోట్ల సా యం వంటి పలు అంశాలను ప్రజల్లోకి తీసు కెళ్లనున్నారు. శక్తి కేంద్రాల స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడంతో పా టు జిల్లా, రాష్ట్ర స్థాయిలో వివిధ రూపాల్లో ప్ర త్యేక కార్యక్రమాలు చేపడతామని విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే కేంద్ర మంత్రి భగవంత్ ఖూబా ఏపీకి వచ్చారు. పలువురు కేంద్ర నాయకులు కూడా వచ్చే నెల రోజుల్లో రానున్నారు. అభివృద్ధి పైనా వైసిపి పార్టీ చర్చకు రావడానికి భయమని విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. ఏపిలో అభివృద్ధి శూన్యం...రాష్ట్ర ఆదాయం పెరగడంలేదు , ప్రజల సోమ్ము , ప్రజలకు పంచి గోప్పలు చెప్పుకుంటున్నారో ప్రశ్నించారు. 4 సంవత్సరాలలో ఎపిలో ఎంతమంది కొత్త వైద్యులు వచ్చారు,ఎన్ని హాస్పటల్స్ కట్టారని ప్రశ్నించారు. ఢిల్లీ ఆర్థిక శాఖ మంత్రిగా బుగ్గన మారాడు...

# బ్రాహ్మణ పరిషత్‌కు ఏటా రూ. 100 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఇస్తున్న రూ. 2 లక్షలను ఇక నుంచి యాన్యువల్ గ్రాంట్‌గా ఇస్తామని తెలియజేస్తున్నాను అని కేసీఆర్ తెలిపారు. ఐటీఎం, ఐఐఎం లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివే బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింజేసే నిర్ణయం తీసుకున్నాం. అదే విధంగా అనువంశిక అర్చకుల సమస్యలను త్వరలో కేబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను. సనాతన ధర్మ పరిరక్షణ నిలయంగా, వేద పురాణాల ఇతిహాసంగా, విజ్ఞాన సర్వసంగా, వైదిక క్రతువుల కరదీపికగా, పేద బ్రాహ్మణుల ఆత్మబంధువుగా, లోక కల్యాణకారిగా తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఈ విప్రహిత వెలుగొందాలని ఆ దేవ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

**సంక్షేమ సదనం ప్రారంభం**

విప్రహిత బ్రాహ్మణ సదనం భవనాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బుధవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎస్ శాంతి కుమారి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవీ, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, పీఠాధిపతులు, పండితులు పాల్గొన్నారు. ఈ భవన నిర్మాణానికి ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి గ్రామంలో 6 ఎకరాల 10 గుంటల స్థలాన్ని కేటాయించింది. ఇందులో బ్రాహ్మణ సమాజ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని 12 నిర్మాణాలను చేపట్టారు. 2017 జూన్ 5న పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మూడంతస్థుల్లో ఉన్న ఈ భవనంలో కల్యాణ మండపం, సమాచార కేంద్రం, పీఠాధిపతుల, ధర్మాచార్యుల సద నం ఉన్నాయి. భక్తి, ఆధ్యాత్మిక భావజాల వ్యాప్తికి సంబంధించిన సమస్త సమాచార కేంద్రంగా, రిసోర్స్ సెంటర్‌గా ఈ భవనం సేవలందించనున్నది. ఆధ్యాత్మిక గ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాల వంటి సాహిత్యంతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# గ్రూప్1 అభ్యర్థులను హక్కున చేర్చుకుంటాం

## వారి కష్టకాలం ముగిసేవరకు తోడుగా ఉంటాం: బీసీ రాజ్యాధికార సమితి



బాగ్ లింగంపల్లి:- మే 31: పేద వర్గాలపై దయలేని రాజకీయ పార్టీలను పాతరేయాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఉద్ఘాటించారు..బీసీ రాజ్యాధికార సమితి యువ నాయకులు గాజు యుగేందర్ యాదవ్ నేతృత్వంలో బాగ్ లింగం పల్లి లోని కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. సంవత్సరాలకొద్దీ సొంత ఊరినీ, కన్నవారిని వదులుకొని పొట్ట చేత పట్టుకుని ఉన్నత ఉద్యోగాలను సాధించాలనన్న తపనతో గ్రూప్ 1 కు ప్రిపేర్ అయిన విద్యార్థుల భవిష్యత్ లీకేజీ వ్యవహారంతో అంధకారంలో మునిగిపోయిందని బీసీ రాజ్యాధికార సమితి ప్రతినిధులు సామూహిక అభివాదంతో వెల్లడించారు.. ఈ ప్రస్తుత పరిస్థితిని అధిగమించడానికి మరలా నిర్వహించే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల ముగింపు వరకు తమ సామాజిక భాధ్యతగా అభ్యర్థులకు రెండు పూటలా భోజనం , స్టడీ మెటీరియల్ , కెరీర్ గైడెన్స్, మెడికల్ కేర్ ,వివిధ సంస్థల సహకారంతో హాస్టల్ వసతిని సైతం అందించనున్నామని అధ్యక్షులు దాసు సురేశ్ తెలిపారు. గ్రూప్ 1 లీకేజీ వ్యవహారంపై ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటన్న ప్రతిపక్షాలు ,రాజకీయ పార్టీలు తమ వైఖరిని మార్చుకోవాలన్నారు. ఈ కష్ట కాలంలో ఏ విధంగా నిరుద్యోగులకు అండగా నిలువగలరో ఒక సారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. వేల కోట్ల కొద్దీ సంపద పార్టీల వద్ద మూలుగుతున్నా నిరుద్యోగులకు కనీస సహాయం చేయకుండా ఈ అంశాన్ని సైతం రాజకీయం చేయడం పార్టీల దిగజారుడు తనాన్ని తెలుపుతుందన్నారు.. సబ్బండ వర్గాలకు సమాన ప్రాతినిధ్యం లేని ప్రస్తుత రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసే సమయం ప్రజలకు ఆసన్నమయ్యిందన్నారు.. తమ చేతిలో ఉన్న ఓటు ద్వారానే ప్రజలు తలరాత మార్చుకోవాలని తేల్చి చెప్పారు..సబ్బండ వర్గాలకు అండగా ఉండే నాయకత్వాన్ని, సమాజాన్ని నిర్మించడమే తమ అంతిమ లక్ష్యమని, రాజ్యాధికారంలో ఈ వర్గాలు సమాన వాటా పొందినప్పుడే రాష్ట్ర దేశ ప్రజల పురోభివృద్ధి సాధ్యపడుతుందని దాసు సురేశ్ తెలిపారు..బీసీ ఉద్యోగులు, వ్యాపారస్తులు, న్యాయవాదులు పారిశ్రామిక వేత్తలు జర్నలిస్టులు బలంగా ఎదిగినప్పుడే బీసీ నాయకులు సైతం బలపడే అవకాశం ఉంటుందని తద్వారానే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని తెలిపారు. ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల కష్ట కాలంలో వారి భవిష్యత్తుతో దోబూచులాడటం ప్రభుత్వానికి సరికాదన్నారు. ప్రతిపక్షాలు సైతం వందల వేల కోట్ల ప్రజాధనాన్ని పార్టీ ఫండ్‌గా మార్చుకుంటుందే గాని ప్రజలకు కష్టం సంభవిస్తే కనీసం కనికరించకుండా వ్యవ హరించడం చూస్తే పేద వర్గాలపై, అట్టడుగు వర్గాలపై పాలకవర్గాలకు ఉన్న సామాజిక బాధ్యత స్పష్టంగా తెలుస్తుందన్నారు. అట్టడుగు వర్గాల విద్యార్థులు నిరుద్యోగులు ఎదుగుదలలో బీసీ సమాజం భాగస్వామ్యం వహించినప్పుడే బీసీల రాజ్యాధికారం సాధ్య పడుతుందన్నారు.. తదనంతరం ఏర్పాటు చేసిన గ్రూప్ వన్ అభ్యర్థుల నిత్య భోజన కార్యక్రమానిన్ని బీసీ రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం ప్రారంభించారు. కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి నాయకులు బత్తుల శంకర్ ,మహిళా నాయకురాలు బోనం ఊర్మిళ, భరత భాగ్యలక్ష్మి,దాసు బలరాం, మంద వెంకటస్వామి, సలీం పాషా , దాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు...
# పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..? కమిషనర్‌కి ఎంత..? కార్పొరేటర్కు ఎంత..?



మేడిపల్లి,మే 31(వాయిస్ టుడే ప్రతినిధి):- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిందని ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత మున్సిపల్ అధికారులకు, పాలకవర్గానికి ఆమ్యామ్యాలు అప్పచెప్పితే నిర్మాణాలు ఏ మేరకైనా నిర్మాణం చేపట్టుకోవచ్చని మీ మాంసలో అక్రమ నిర్మాణా దారులు అక్రమ నిర్మాణాలు జోరుగా చేపడుతున్నారనడానికి ఇదో నిదర్శనం. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం నిద్రావస్థలో ఉందని,యదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారికే సహకారం అందిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ కి రావాల్సిన కోట్ల రూపాయలు గండిపడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులు అక్రమంగా నిర్మాణాల చేపడుతున్న వారితో లాలూచీపడి సహకారం అందిస్తున్నారని పలు ఆరోపణల వినికిడి. నూతనంగా వచ్చిన కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బందిపై కొరడా ఝులిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని,నిర్వీర్యం అవుతున్న వ్యవస్థను గాడిన పెట్టాలని కార్పొరేషన్ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా అక్రమాలకు అడ్డగా ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులు తీసుకొచ్చి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వ భూమినిబంధనలను విరుద్ధంగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ సాయి ఐశ్వర్య కాలనీ రోడ్ నెంబర్ 23లో పూర్తిస్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడమే కాకుండా,సాయి ప్రియ కాలనీ రోడ్ నెంబర్ 1 లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతూ మున్సిపల్ అధికారులకు సవాళ్లు విసురుతున్నారు. కొందరు బిల్డర్లు. కట్టడాలపై అనేకమార్లు స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారు తప్ప చర్యలు చేపట్టడం లేదని స్థానికులు వాపోయారు. కమిషనర్ వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ వాస్తవ్యులు సినీ నిర్మాత బొమ్మకు మురళి అమ్మ మృతి చెందడంతో ఆమె పార్థిక దేహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్, సంగీత దర్శకుడు కీరవాణిలు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బొమ్మకు మురళిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సందర్శించిన వారిలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, కార్పొరేటర్ బొమ్మకు కల్యాణ్, దొంతి లింగం,బొమ్మకు పరమేష్, తోటకూర మల్లేష్ యాదవ్,తదితరులు ఉన్నారు.

- మేడిపల్లి,(వాయిస్ టుడే ప్రతినిధి)



సినీ నిర్మాత బొమ్మకు మురళి మాతృమూర్తి బొమ్మకు లక్ష్మీనర్సమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సంగీత దర్శకుడు ఎం ఎం కీరవాణి దృశ్యం

- మేడిపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి)

# బిల్డింగ్ కోడ్ 2016 అమలు చేయాలంటూ వినతిపత్రం



### విచ్చలవిడిగా పెరుగుతున్న అంతస్తులను కట్టడి చేయాలని వినతి

హైదరాబాద్: తెలంగాణా రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం, అపార్ట్మెంట్ లు ఆకాశం హర్మ్యాలు రోజు రోజుకు పెరిగి పోతున్న క్రమంలో, భవన నిర్మాణాలలో నాణ్యత దృష్ట్యా, నేషనల్ బిల్డింగ్ కోడ్ 2016 అమలు ఆవశ్యకత ఉన్నదని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా. పల్లెపాడు దామోదర్ అన్నారు. మంగళవారం వినియోగదారుల రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతినిధులు సాంబరాజు చక్రపాణి, పల్లెపాడు దామోదర్, కాసు విశ్వేధర్ రాజు, పి, వినయ్ చంద్ర లు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ బ్రాంచ్ హెడ్ కె.వి.రావు, సీనియర్ సైంటిస్ట్ టి. రాకేష్ ను కలిసి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో నిర్మాణం జరుగుతున్న 20 నుండి 35 అంతస్తుల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాల కొరకు నేషనల్ బిల్డింగ్ కోడ్ 2016 ఆవశ్యకత ను తెలుపుతూ, అమలు చేయాలని కోరారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ 2016 అమలు వలన వినియోగదారులకు పూర్తి రక్షణ ఏర్పడుతుందని బి.ఐ.యస్ హైదరాబాద్ బ్రాంచ్ ఆఫీసర్ కె.వి.రావు పేర్కొంటూ, సత్వరమే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటగా వినియోగదారుల ప్రతినిధులు, బిల్డర్ లతో కలిసి అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయిన బాధితుడికి కాంగ్రెస్ కార్పొరేటర్ల అండ

### బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి

### బాధితుడికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడిపల్లి,మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇటీవల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ శ్రీనివాస్ నగర్ లోని కిషోర్ ఇంట్లో విద్యుత్ హెచ్చుతగ్గులతో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. ఈ సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ లోని కాంగ్రెస్ పార్టీ చెందిన పలువురు కార్పొరేటర్లు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు, బాధితుడు కిషోర్ కు అరవై వేల రూపాయల హార్థిక సహాయం అందించేందుకు ముందుకు రాగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మరింత చేయూతనిచ్చి భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి షార్ట్ సర్క్యూర్ జరిగి వారం రోజులు కావొస్తున్నా అధికారులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టకపోవడం,బాధితుడికి నష్టపరిహారం అందించకపోవడం దారుణమని,బాధితుడికి వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతి లింగం,వెంకటేష్ గుప్త,తోటకూర మల్లేష్ యాదవ్,పోగుల దిలీప్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,సింగిరెడ్డి రాజు రెడ్డి,తోటకూర రాజు యాదవ్,విశ్వం గుప్త,బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ తోటకూర చందర్ యాదవ్,మాజీ వార్డ్ మెంబెర్ తోటకూర రవీందర్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోటకూర రాహుల్ యాదవ్, సాయి రెడ్డి,కిషోర్,దొంతి లింగం, మధు,నర్సింగ్ రావు, దయాకర్, పాల్గొన్నారు.



## రామంతపూర్‌లో శ్రీ గంగా లక్ష్మి భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే భేతి

ఉప్పల్,మే 31 (వాయిస్ టుడే):- రామంతపూర్ డివిజన్ లోని రామంతపూర్ చిన్న చెరువు సమీపంలో గల శ్రీ గంగా లక్ష్మి భవాని దేవాలయం లో శ్రీ విజయ గణపతి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి శివలింగం ధ్వజస్తంభ నవగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే తన సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఆర్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,వేముల సంతోష్ రెడ్డి, చేపల లక్ష్మి, తెలంగాణ గంగపుత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దీటి మల్లయ్య,దేవాలయ కమిటీ అధ్యక్షుడు పూస సత్తయ్య, రామంతపూర్ గంగపుత్ర సంఘం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## హౌసింగ్ బోర్డ్ బస్తీ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వ విఫలం

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆర్ ఎల్ ఆర్

ఉప్పల్,మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి):- హౌసింగ్ బోర్డ్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో బస్తీ సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆయా కాలనీల్లో సమస్యలు పరిష్కరించడంలో అటు రాష్ట్ర ప్రభుత్వం,ఇటు ఉప్పల్ ఎమ్మెల్యే పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన ఆరోపించారు. ఎన్టీఆర్ నగర్లో పర్యటిస్తూ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని,ఇండ్ల మధ్యల డ్రైనేజీ నీరు పొంగిపొర్లడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తద్వారా ప్రజలకు డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలుతున్నాయని, కాలనీలో శుభ్రం లేకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోవడం చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ నగర్ ప్రజలన్నా వారి సమస్యల అన్న స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడంలేదని,అలాగే డివిజన్ కార్పొరేటర్ కూడా పట్టించుకోకపోవడం చాలా దురదృష్టమని రాగిడి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ వాసు, కురుమ సంఘం అధ్యక్షులు బీరప్ప, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య,ఎండి రిజ్వాన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనార్టీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్,ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్,పవన్ రెడ్డి,అల్లు, సోను,అజీజ్,మజీద్,మదన్, రాహుల్ గౌడ్,అరవింద్, పవన్, సన్నీ గౌడ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
గురువారం 1 జూన్ 2023



## ప్రాంతీయ దవఖానకు అరుదైన ఘనత

### -ఒకే నెలలో 140 డెలివరీలు

వేములవాడ, మే 31 (వాయిస్ టుడే టుడే)ద: వేములవాడ ప్రాంతీయ దవఖాన ప్రారంభమైనప్పటి నుండి వందకు పైగా చేయడం రెండవ సారీ. ఈ మే నెలలో 140 డెలివరీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, డెలివరీలో పాల్గొన్న వైద్య బృందాన్ని, సిబ్బందిని మెడికల్ సూపరింటెండెంట్ ఆర్ మహేష్ రావు అభినందిస్తూ, అందరూ సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదన్నారు. ఎప్పుడు కూడా నాది అనుకుని పని చేయాలని సూచించారు. అలాగే దవాఖాన సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ మే నెలలో వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 140 డెలివరీలు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మహేష్, వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.



## టీటీడీ చైర్మన్‌ను కలిసిన రెడ్డి సంఘం ప్రతినిధులు

కరీంనగర్ మే 31(వాయిస్ టుడే): కరీంనగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి పూజ ప్రారంభోత్సవానికి విచ్చేసి తదుపరి కరీంనగర్ లో నీ 22వ డివిజన్ లోని వైఎస్ఆర్సిపి నాయకులు సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసంలో అల్పాహార విందుకు వచ్చిన టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని కరీంనగర్ రెడ్డి సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసినారు తదుపరి ఆయనతో తేనీరు స్వీకరించారు వివిధ విషయాలపై ముచ్చటించారు ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్ బి వి ఆర్ ఆర్ కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షులు గన్ను మహేశ్వర్ రెడ్డి రెడ్డి ఐక్యవేదిక నాయకులు రావుల కిరణ్ రెడ్డి బేతి మహేందర్ రెడ్డి చెన్నాడి రాజేశ్వర్ రెడ్డి జాలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ

రఘునాథపల్లి, మే 31, (వాయిస్ టుడే): నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనగామ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రశాంత్ బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా డెలివరీ రూమ్, లాబొరేటరీలను పరిశీలించిన అనంతరం రికార్డులను తనిఖీ నిర్వహించారు. అనంతరం మండలంలోని నిడిగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపు వద్దకు వెళ్లి సందర్శించారు. ఆయనతో పాటు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, డాక్టర్ రవితేజ, డాక్టర్ శ్రీ తేజ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నో టొబాకో డే సందర్భంగా ర్యాలీ

కరీంనగర్ మే 31(వాయిస్ టుడే )జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణ నుండి నర్సింగ్ విద్యార్థులచే నో టొబాకో డే సందర్భంగా ర్యాలీని డాక్టర్ కే లలితాదేవి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్ గారిచే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది ఈ ర్యాలీ సివిల్ హాస్పిటల్ చౌరస్తా నుండి మంచిర్యాల్ చౌరస్తా మీదుగా ఎం సి హెచ్ వరకు నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ సందర్భంగా విద్యార్థులచే స్లొగన్స్ ఇప్పించడం జరిగింది. కోప్టా యాక్ట్ ప్రకారం పొగాకు ఉత్పత్తుల వినియోగం బహిరంగ ప్రదేశాలు ప్రభుత్వ ఆఫీసులు బస్టాండ్ పాఠశాలలో కళాశాలలో మొదలగు ప్రదేశాలలో నిషేధం పొగాకు మానుట కొరకు కాలు చేయండి 1800- 11-2456 మరియు పొగాకు ఉత్పత్తులను 18 సంవత్సరంలో పిల్లలకి అమ్మడం కానీ వారిచే అమ్మించడం కానీ నిషేధం పొగాకు వినియోగం వల్ల నోటి క్యాన్సర్లు, పెదవి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, నాలుక క్యాన్సర్, మరియు గుండె ఊపిరితిత్తుల క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్, స్టమక్ క్యాన్సర్, అల్సర్ మొదలగు వ్యాధులు వస్తాయి రక్త ప్రసరణ పెరిగి గుండె వేగం పెరుగుతుంది గుండెపోటు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి కావున పొగాకును వినియోగాన్ని తగ్గించాలని ఉద్దేశంతో ఈరోజును నో టొబాకో డే జరుపుచున్నామని డాక్టర్ కే లలితా దేవి జిల్లా వైద్య మరి ఆరోగ్య శాఖ అధికారి గారు తెలియజేశారు ఈ ర్యాలీ లో డాక్టర్ సుజాత ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ సాజిదా హత హరి డి ఐ ఓ, డాక్టర్ వినుత పిఓ ఎం సి హెచ్, సిహెచ్ రంగారెడ్డి డెమో, ఏ శ్రీనివాస్ సూపర్వైజర్, రమణాకర్ సోషల్ వర్కర్, మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు అని డాక్టర్ కే లలితాదేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్ గారు తెలియజేశారు.




# విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసిన ఎమ్మెల్యే




మక్తల్ మే 31 (వాయిస్ టుడే) : విద్యార్థులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే ఒకటి నుండి గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికితీయుటకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న 80 మంది బాలబాలికలకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలబాలికలు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా, వివిధ క్రీడలలో రాణించుటకు ప్రభుత్వము వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు.

బి. గోపాలం మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో మెరుగైన శిక్షణ పొందిన మహిళలు నారాయణపేట జిల్లా సీఎం కప్ పోటీలలో కోకో, వాలీబాల్ క్రీడల యందు ప్రథమ స్థానం సంపాదించి సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ ఎంపికకు కృషిచేసిన పీఈటీలు బి.రూప, అమ్రేష్, రమేష్ కుమార్ లను ఆయన అభినందించారు. అనంతరం వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వాహకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. 80 మంది బాలబాలికలకు క్రీడా దుస్తులను అందజేసిన బిఆర్ఎస్ నాయకుడు కావలి శ్రీహరిని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తున్న విశ్రాంత పీఈటి బి. గోపాలమును, యోగ కోచ్ అమ్రేష్, ఖోఖో కోచ్ రమేష్ కుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కావలి శ్రీహరి, అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్ జిల్లా మొగులప్ప, పీఈటీలు బి.గోపాలం, అమ్రేష్, రమేష్ కుమార్, వి. శివశంకర్, దామోదర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేత



రఘునాథపల్లి, మే 31, (వాయిస్ టుడే): హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల తైక్వాండో మాస్టర్ గద్దం వెంకటస్వామి శిక్షణలో తైక్వాండో ను పూర్తి శిక్షణ పొందిన యాభై మంది విద్యార్థులకు బుధవారం జనగామ జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు,జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మారుజోడు రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... జిల్లాలో తైక్వాండోకు మంచి ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలని అయన సూచించారు. క్రీడలు వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం పెంపొందుతుందని అయన తెలిపారు . క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగాల్లో ప్రత్యేక స్థానంతో పాటు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయాని అయన అన్నారు.



## శంకరయ్య పెద్దకర్మకు హాజరైన టీఎంకే జయఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్

కరీంనగర్ మే 31(వాయిస్ టుడే): కరీంనగర్ ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ కామినేని మధుసూదన్ పటేల్ గారి తండ్రిగారు శంకరయ్య ఇటీవల మరణించగా బుధవారం వారి నివాసంలో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి తెలంగాణ మున్నూరు కాపుల లిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సూదుల వెంకటరమణ పటేల్, కోశాధికారి తోట రమణ పటేల్, రాచమల్ల సుగుణాకర్ పటేల్ నివాళులర్పించారు.

# మహిళలకు అండగా షీ టీమ్ సేవలు

### బాలికలను, విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, మే 31 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో షీటీమ్స్ మే నెలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల,కేసుల వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ. మే నెలలో షీ టీమ్ నెంబర్ ద్వారా 21 ఫిర్యాదులు అందగా షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి,01కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది.మహిళలను వేధిస్తున్న పోకిరాల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్న జిల్లా షీ టీమ్ బృందం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని రెండు పోలీస్ డివిజన్లలో ఎస్ఐ స్థాయి అధికారి నేతృత్వంలో షీ టీమ్ బృందం ప్రతి రోజు మహిళలు పనిచేసే ప్రదేశాలలో విద్యాలయాలలో, గ్రామాల్లో, బస్ స్టేషన్ లలో,మహిళలకు,ప్రజలకు,విద్యార్థిని విద్యార్థులకు మే నెలలో 87 అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి షీ టీమ్ ఉపయోగాలు, డయల్ 100, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై,మహిళ చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.జిల్లాలో రెండు సబ్ డివిషన్ లలో 287 హాట్ స్పాట్స్ గుర్తించి ప్రతి రోజు షీ టీమ్ బృందాలు హాట్ స్పాట్స్ ని తనిఖీ చేయడంతో పాటుగా పాఠశాలల్లో,కళాశాలల్లో, బస్టాండ్,రద్దీగాల ప్రాంతాల్లో, మహిళాలు పని చేసే ప్రదేశాల్లో ,షాపింగ్ మాల్స్, సినిమా తియేటర్ల వద్ద ,జనసంచారం ఉన్న ప్రదేశాల్లో షీ టీమ్ బృందాలు సివిల్ డ్రెస్సుల్లో ఉండి ప్రతి రోజు ఆయా ప్రదేశాల్లో నిఘా పెట్టి ఎవరైనా మహిళలను వేధిస్తే అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది.జిల్లాలో మహిళలపై ,బాలికల పట్లా అసభ్యకరంగా ప్రవర్తించిన అనుమానాస్పదంగా కనిపించిన



పోకిరీలను షీ టీమ్ బృందాలు అదుపులోకి తీసుకొని వివరాలు, నేర చరిత్రని పరిశీలించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుంది.ఆపదలో ఉన్న మహిళలను,బాలికలను వేధించే వారిపై షీ టీమ్ కి సమాచారం అందిస్తే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాని,కొన్ని చోట్ల బాధితులు పిర్యాదు చేయకున్న గాని వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు.బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతూ పోకిరీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

జిల్లాలో ని మహిళలు, బాలికలు ఆపద సమయంలో మౌనం వీడి, నిర్భయంగా ముందుకు వచ్చి జిల్లా టీమ్ నెంబర్ 8712656425 లేదా డయల్ 100 కు లేదా బస్టాండ్ విద్యాలయాల్లో అటించబడిన క్యూఆర్ ద్వారా పిర్యాదు చేయవలనని వారిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



## పోగాకు వాడకంతో క్యాన్సర్ బారినపడే ప్రమాదం

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినం కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల, మే 31 : పోగాకు వాడకంతో ప్రజలు వివిధ రకాల రోగాలతో పాటు క్యాన్సర్ బారినపడే ప్రమాదముందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హెచ్చరించారు. జగిత్యాలకూ చెందిన సామాజిక కార్యకర్త తౌటు రామచంద్ర%శీ% రూపొందించిన అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం కరపత్రాలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ పొగాకుతో పాటు పొగాకుతో తయారుచేయబడిన వస్తువులు వాడడం వలన అనేకమైన ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, లాంటి అనేక రోగాలకు ప్రజానీకం బలవుతున్నారని ,దీన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లక్షలాదిమంది అకాల మరణాలకు ఈ పొగాకు అలవాటే మూల కారణమని స్కాట్లాండ్కు చెందిన ధూమపాన నిర్మూలన సంస్థ మెడికల్ డైరెక్టర్ కొన్ని ఏళ్ళ క్రితమే తేల్చి చెప్పారని, పొగాకును నియంత్రించకుంటే ,ఏటా కోటికి పైగా ప్రాణాలు గాల్లో కలుస్తాయని భారత్ లోని ప్రజారోగ్య ఫౌండేషన్ కూడ సంస్థ హెచ్చరించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పొగ తాగే వారిని గుండె జబ్బులు, క్షయ ,అందత్వం, వ్య%శీ% దత్వం ,క్యాన్సర్, వంటి మహమ్మార్లు ముకుమ్మడిగా చుట్టుముడుతున్నాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయని తవుట్ రామచంద్రం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సుమన్ రావు, డాక్టర్ ధనుంజయ్, అశోక్ రావు, పొల్తెపు శంకర్ ,గట్ల చంద్రయ్య ,నవదుర్గ సేవాసమితి సభ్యులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి గ్రామ గ్రామ క్షీరాభిషేకం

### శుభోదయం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాల యాదయ్య

చేవెళ్ల,వాయిస్ టుడే..మే 31: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఎర్రోని కొటాల, మల్లారెడ్డి గూడ గ్రామాల్లో శుభోదయం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాల యాదయ్య, జెడ్పి చైర్మన్ అనిత రెడ్డి. 25 లక్షల తో నిర్మించిన సిసి రోడ్,8.50 లక్షల డ్వాక్రా భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్లు, ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు గ్రామంలో గడపగడప తిరిగి ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకొని ఆయా సమస్యను పరిష్కారానికి అధికారులకు తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల నాయకులు జడ్పీ చైర్మన్లుతదితరులు



# బీజేపీ, బారాసలది చైనా మాంజాలా గట్టి బంధం

**లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై నోరుమెదపని బీజేపీ నేతలు**

**మాస్టర్ ప్లాన్ పై జగిత్యాల ఎమ్మెల్యే అధికారుల పొరపాటు అనడం ఆశ్చర్యం**

**కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



జగిత్యాల జిల్లా ప్రతినిధి(మే 31,23)వాయిస్ టుడే : బీజేపీ, బారాస మైత్రి చైనా మాంజా లాగా గట్టిదని ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసు విషయంలో రుజువైందని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల మాస్టారు ప్లాన్ రూపాకల్పనలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నితానై ఉండి చేశారని, ఇప్పుడు అధికారులను తప్పుపట్టడం ఆశ్చర్యకరమన్నారు.

మాస్టర్ ప్లాన్ ఉపసంహరణను స్వాగతిస్తున్నామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.బుధవారం జగిత్యాలలో విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయస్థానంలోని వివాదాలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఏం చర్యలు చేపట్టారో శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. నాలుగున్నరేళ్లుగా యావర్ రోడ్డు విస్తరణకు ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. 1989లో జీవో 149 ప్రకారం జారీ చేసిన మాస్టర్ ప్లాన్లు స్పష్టత లోపించడంతో అనుమతులు పొందడంలో ఇబ్బందుల దృష్ట్యా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవ తీసుకొని కర్త కర్మ క్రియగా మాస్టర్ ప్లాన్ రూపొందించారన్నారు. డిసెంబర్ 15, 2022లో జీవో నెంబర్ 238 ప్రకారం జారీ చేసిన మాస్టర్ ప్లాన్ తో ప్రభావిత గ్రామాల ప్రజలు ఆందోళన చెందారని, మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో కర్త, కర్మ,క్రియగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముందు వరుసలో ఉండి అధికారుల నిర్లక్ష్యం పొరపాటు అనడం ఆశ్చర్యకరమన్నారు. మాస్టర్ ప్లాన్ జీవో ఉపసంహరణను స్వాగతిస్తున్నామని చెప్పారు. బిజెపి, బీఆర్ఎస్ మధ్య గతంలో ఉన్న మైత్రి బంధం కొనసాగుతోందని వీరు ఇరువురి మధ్య అంతర్గత ఒప్పందం ఉందనీ బిజెపి నాయకులే అంటున్నారన్నారు. లిక్కర్స్ స్కాంలో కవిత పాత్ర ఆధారాలతో వెలుగు చూస్తున్న సిబిఐ మెతకధోరణి బిజెపి, బిఆర్ఎస్ మైత్రికి నిదర్శనం అన్నారు. తెలంగాణలో లిక్కర్ మేనేజ్మెంట్ పాఠాలు ఢిల్లీ వాళ్లకు నేర్పేందుకు వెళ్లారు అని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ లో కవిత పాత్ర పై నిన్న, మొన్నటి వరకు బండి సంజయ్, అరవింద్ కుమార్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ప్రజలు విజ్ఞులని, అన్ని గమనిస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్ వాస్తవ దృక్పథంతో మాట్లాడారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి గ్రామ గ్రామ క్షీరాభిషేకం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో గిరి నాగభూషణం,బండ శంకర్, దుర్గయ్య,రాధాకిషన్, మహిపాల్, లు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాంపై కేసు నమోదు చేయాలి

భువనగిరి: జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు గార్ని ఫినిష్ చేస్తామని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఒక స్పీకర్ హొదాలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడడం చాలా దుర్మార్గం ఈ మాటల్ని న్యాయస్థానం సుమోటగా స్వీకరించి వెంటనే ఏపీ స్పీకర్ పై కేసు నమోదు చేయాలి అని బోనగిరిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మన్నే సంజీవరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి కనకేష్ రేగు బీరప్ప వనగంటి బాలకృష్ణ పెద్దింటి కొండల్ రెడ్డి గొర్ల శ్రీనివాస్ యాదవ్ మాజీ కౌన్సిలర్ రత్నపురం నరసింహ కొత్తపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్‌లో సాధారణ కౌన్సిల్ సమావేశం!



పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే): మంథని మున్సిపల్ కార్యాలయములో చైర్పర్సన్ పుట్ట శైలజ అధ్యక్షతన కౌన్సిల్ సభ్యులతో సాధారణ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ యు.శారద. చైర్పర్సన్ పుట్ట శైలజ మాట్లాడుతూ మంతిని మున్సిపాలిటీ పట్టణంలో 15 కోట్లతో అభివృద్ధి పనులను చేసాం సీసీ రోడ్లు వీధిలైట్లు కాలువలు చెరువు కట్టలు అభివృద్ధి పనులు చేశాము ఆమె అన్నారు. ఈ కార్యక్రమములో మంథని మున్సిపల్ కు అవసరమగు అంశాలను కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదం తీసుకున్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్ , గుండా విజయ లక్ష్మి- పాపారావు,కుర్ర లింగయ్య, - నక్క నాగేంద్ర -శంకర్, కాయితీ సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే పద్మ - రమేష్, చొప్పకట్ల హనుమంతు, బానయ్య, %ఎఖ% రవి, - వేముల లక్ష్మి%--%సమ్మయ్య కౌన్సిలర్స్ మరియు అంకరి పద్మజా%--%కుమార్ కో -ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# వృత్తి కులాలకు లక్షసాయం చారిత్రాత్మకం

**కుల వృత్తులకు జీవంపోసింది కేసీఆరే**

**వృత్తి కులాల ఆర్థిక అభ్యున్నతే కేసీఆర్ లక్ష్యం**

**మేదరుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి**



సూర్యాపేట:: మే31 (వాయిస్ టుడే) వృత్తి కులాలకు లక్ష సాయం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా వృత్తి కులాలన్నింటికీ రూ.లక్ష ఆర్థికసాయం అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయాన్ని హర్షిస్తూ సూర్యాపేట లోని క్యాంపు కార్యాలయం లో బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన సూర్యాపేట జిల్లా మేదర సంఘం ప్రతినిధులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతించడంతోపాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. వృత్తుల వికాసానికి, వృత్తిదారుల అభ్యున్నతికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని, కుల సంఘాల నేతలు విశ్వాసం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 కు ముందు అచేతనంగా మారిన కుల వృత్తులకు జీవం పోసింది సీఎం కేసీఆర్ నే అన్నారు. కుల వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగానే వృత్తిదారులకు రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందించాలని నిర్ణయించిందని చెప్పారు. దీన్ని ప్రతి ఒకరూ వినియోగించుకోవాలని కోరారు.మేదరుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్న మంత్రి, కేసీఆర్ ఇచ్చిన ప్రోత్సహం తో మేదర సోదరులు వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలి అని మంత్రి ఆకాంక్షించారు. ఇప్పటికే మేదరులకు వెదురుతో గృహాలంకరణ వస్తువుల తయారీపై ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇప్పించిందన్నారు .కొద్ది మందికి రుణాలను కూడా మంజూరు చేసిందన్న మంత్రి,అదేరీతిన మిగతా కులవృత్తుల అభ్యున్నతికి కూడా ప్రత్యేక ప్రణాళికలను అమలు చేస్తున్నదన్నారు.కార్యక్రమం లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వీ, మేదార సంఘం ప్రతినిధులు యాదగిరి, మల్లయ్య, తిరుపతయ్య, వెంకన్న, మల్లేశం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు సందర్భంగా చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్



పెద్దపల్లి: నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బిజెపి చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా ఈరోజు రామగుండం నియోజకవర్గంలో మల్కాపూర్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశం ఈ కార్యక్రమంలో రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ,మహాజన్ సంపర్క్ అభియాన్ రామగుండం అసెంబ్లీ ఇంఛార్జీ భీమారపు సంపత్ ,మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల స్వరూప ,సీనియర్ నాయకులు సాగి కిషన్ రావు ,జూపూడి అమరేశ్వర్ రావు ,గాండ్ల ధర్మపురి, మహాజన్ సంపర్క్ అభియాన్ మండల కమిటీ సభ్యులు, చల్ల శ్రీనివాస్ బుంగ మహేష్ , కొండ బానయ్య, పల్లికొండ నర్సింగ్, జూల.విజయ్,ఎడ్ల ప్రేమ్ కుమార్ ,స్వరూప, రాజేశ్వరి, నరేష్ రామగుండం నియోజకవర్గం ఐటీ సెల్ కన్వీనర్ మామిడి వీరేశం పాల్గొన్నారు.



## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

వేములవాడ, మే 31 (వాయిస్ టుడే): వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ గోలి మోహన్. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మహా అన్నదానాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పెంద్యాల తిరుపతి మాట్లాడుతూ మేము అడగగానే నూకలమర్రి గ్రామంలో వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం మొత్తం నిర్వహణ, మహా అన్నదానం కు సహకరించిన డాక్టర్ గోలి మోహన్ కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ ఈ గడ్డపై పుట్టి పెరిగిన నేను ఈ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటానని అదేవిధంగా వెంకటేశ్వర స్వామి మన గ్రామాన్ని చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ గ్రామంలోని ప్రతి ఒక్క యువకుల్ని సరైన మార్గంలో పెట్టడానికి ముందుంటానన్నారు. వచ్చే సంవత్సరం కూడా వైభవంగా నిర్వహిస్తానని గ్రామస్తులకు మాట ఇచ్చారు. మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ తిరుపతి, గ్రామ యువకులు డాక్టర్ గోలి మోహన్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోలి మోహన్ కుటుంబ సభ్యులు, యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వివాహానికి హాజరైన నియోజకవర్గ నాయకులు

మక్తల్ మే 31(వాయిస్ టుడే): మహబూబ్నగర్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ గారి కుమార్తె వివాహానికి హాజరైన నూతన వధూవరులకు ఆశీర్వదించిన నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్తల్ నియోజకవర్గ నాయకులు వాకిటి శ్రీహరి. తెలుగు సత్తా జిల్లా ఎడిటర్ ఆశన్న. మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్. మక్తల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కల్లూరి గోవర్ధన్. కర్ని యాదగిరి. వాటి సురేష్ అగ్రికల్చర్. కర్ని నరసింహ. మామిళ్ళ కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో మనోభావలని రెచ్చేగొట్టే విధంగా పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్

**-సిరిసిల్ల ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రచరి**



రాజన్న సిరిసిల్ల, మే 31 (వాయిస్ టుడే): తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా విదంగా పోస్ట్ పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.తంగాలపల్లి మండలం సమాచారం అనే వాట్సప్ గ్రూప్ లో తన మొబైల్ నుండి ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా పోస్టులు పెట్టిన తంగాలపల్లి మండలం చిన్న లింగపూర్ గ్రామానికి చెందిన జోగినిపెల్లి రాజగోపాల్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి తన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఇతరుల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి పోస్టు లు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ప్రజలు ఎవరు కూడా సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మకూడదని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే మెసేజ్ ల యెక్క నిజ నిజాలు తెలుసుకోకుండ ఇతర గ్రూప్ లలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తి పై గ్రూప్ అడ్మిన్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును.



## బీరప్ప స్వామివారి పూజలు చేసిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్) : బీరప్ప స్వామివారి కృప కటాక్షాలు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండాలనీ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 14 వ డివిజన్ లక్ష్మిపురం లో బీరప్ప స్వామి వారి పట్నాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భగవంతున్ని నమ్ముకున్న వారికి అంతా మంచే జరుగుతుందని గత 27 సంవత్సరాల తాము అయ్యప్పస్వామి మాల వేసుకోవడం జగుగుతుందన్నారు. దేవాలయం త్వరలో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమం కార్పోరేటర్ నీల పద్మ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గుర్రై డివైఎఫ్ఐ నాయకులు దిలీప్ మృతి

కోదాడ/నడిగూడెం:: మే31 (వాయిస్ టుడే ): నడిగూడెం మండల కేంద్రానికి చెందిన డివైఎఫ్ఐ నాయకులు జూలూరు దిలీప్ కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంనికి, గుర్రై హైదరాబాదులో వైద్యం పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం నడిగూడెంలో దహన సంస్కారాలు జరిగాయి. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ, దిలీప్ మరణం యువజన సంఘానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సత్యనారాయణ ,శ్రీనివాస్ ,వీరాంజనేయులు, దున్న సుధాకర్ ,కాసాని వెంకన్న స్థానిక సర్పంచ్ నాగలక్ష్మి మల్లేశ్ యాదవ్, సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, సీతారామరెడ్డి , గుండ్లపల్లి నాగేశ్వరరావు , లతీఫ్ బాబు, కృష్ణయ్య తదితరులు అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

# సీఎం కేసీఆర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు

## దశాబ్ది ఉత్సవాల్లో పారిశ్రామిక ప్రగతి ప్రతిబింబించేలా కార్యక్రమాలు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు: పారిశ్రామిక రంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణల మూలంగా జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలకు రాష్ట్రం కేంద్రబిందువుగా మారిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ ఆరవ తేదీన నిర్వహించబోయే పారిశ్రామిక ప్రగతి ఉత్సవం పై పరిశ్రమల శాఖ అధికారులతో బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా పారిశ్రామిక రంగం తీవ్ర ఒడిదుడులకు లోనైందని అన్నారు. తీవ్ర విద్యుత్ కోతల మూలంగా వేలాదిమంది కార్మికుల ఉపాధి కోల్పోవడంతో పాటు భారీ పరిశ్రమలు



మూసివేయబడ్డాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన వివిధ సంస్కరణల మూలంగా జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో ఒకవైపు ఫార్మా, మెడికల్ డివైస్, ఎల్ఈడి పార్కులతో పాటు మరోవైపు సాఫ్ట్వేర్ రంగ పరిశ్రమలు పెట్టుబడులు పెడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. దశాబ్ది కాలంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన ప్రగతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రశాంత్, టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ అనురాధ, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ లు గీత, పటాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు, బదిలీల్లో జాప్యం తగదు: తపస్



మెదక్: ఈరోజు మెదక్ పట్టణంలో తపస్ కార్యాలయంలో తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని, పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున సకాలంలో పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలని,ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ కార్మికులను నియమించాలని, ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర వ్యాప్తి ఆందోళన చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాష్ భాస్కర్, రాష్ట్ర బాధ్యుడు ఆర్ వి రామారావు పాల్గొన్నారు.



## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కీలకం

మునగాల మే 31(వాయిస్ టుడే): గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కీలకపాత్ర పోషిస్తాయని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు బుధవారం మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణిలో పౌల్ట్రీ ఫారాన్ని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... పూర్వకాలం నుండి రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పెంచుకుంటూ వస్తున్నారన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా గ్రామీణ నిరుద్యోగిత తగ్గడంతో పాటు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయితే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పౌల్ట్రీ ఫారాల ఏర్పాటుకు డైరీ ఫారం లో ఏర్పాటుకు రుణాలు అందజేస్తుందన్నారు. స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకునే వారికి తన వంతు సహకారం అందిస్తానన్నారు సందర్భంగా పౌల్ట్రీ ఫారం యజమాని ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర్లు, కట్ట సతీష్ కుమార్,దుర్గారావు, సంభాయ్య, వెంకన్న, వెంకట రామయ్య, సర్పంచ్ రాజు, బ్రహ్మం, నందిగామ సైదులు, వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీ గది ప్రారంభం

హుజూర్నగర్ /మట్టపల్లి ::మే 31(వాయిస్ టుడే ): సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ,మట్టపల్లి గ్రామంలో గల శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు ,నాయుడు అన్నదాన సత్రం నందు నూతనంగా నిర్మించిన ఏసీ గదిని పూజ చేసి బుధవారం ప్రారంభించిన విష్ణు దాస్యం విజయ శంకర్ దంపతులు , కుటుంబ సభ్యులు, సత్రం డైరెక్టర్లు పాల్గొన్నారు.





## దశాబ్ధి ఉత్సవాలను భావితరాలు గుర్తుంచుకొనేలా నిర్వహించాలి

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్**

మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్, మే 31 (వాయిస్ టుడే): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అధికారులతో ఆలయం, చెరువులు పరిశీలించిన ప్రత్యేకాధికారిణి బోయి విజయేందిర, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు భావితరాలకు ఎల్లప్పుడూ గుర్తుండిపోయేలా ఘనంగా నిర్వహించాలని ఈ విషయంలో అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా బుధవారం జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిర తో కలిసి కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా స్థాయి అధికారులు శామీర్ పేటలోని కట్టమైసమ్మ ఆలయాన్ని దర్శించుకొన్నారు. అనంతరం శామీర్పేట చెరువు, చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి అర్చకులు జిల్లా ప్రత్యేక అధికారిణి విజయేందిర బోయి, జిల్లా కలెక్టర్ అమోయ్కుమార్లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కీసరలోని రైతువేదికను పరిశీలించి చేపట్టాల్సిన మరిన్ని పనులకు సంబంధించి సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో రైతు దినోత్సవాన్ని , సాగునీటి దినోత్సవాన్ని , ఊరూరా చెరువుల పండగతో పాటు ఇప్పటి వరకు ఏఏ పనులు చేశారన్న వివరాలను అడిగి తెలుసుకొని మరికొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిర కు వివరిస్తూ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులతో పలుమార్లు ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశాలు నిర్వహించామని వారికి పూర్తి స్థాయిలో దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.

## జిల్లా లీగల్ అడ్వైసర్గా అర్ అర్ రాములు

మంచిర్యాల మే 31 (వాయిస్ టుడే): బీసీ సంఘాల ఐక్యవేదికల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మంచిర్యాల పట్టణానికి చెందిన రెడ్డి రాజుల రాములు ను జిల్లా లీగల్ అడ్వైసర్ గా నియమిస్తూ



జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ నియామకపు ఉత్తర్వులు జారీచేశారు . ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాములు మాట్లాడుతు నాపై నమ్మకంతో లీగల్ అడ్వైసర్ గా నియమించినందుకు బీసీ సంఘాల ఐక్యవేధిక నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సంగం లక్ష్మణ్, ఒడ్డెపెల్లి మనోహర్, నస్పురి అఖిల్ ,బీసీ అడ్వొకేట్లు రంగు మల్లేష్, బుజంగరావు , ముల్కళ్ల కనకయ్య, సబ్బని సదయ్య , జంబోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారులి

## నకరికంటి జగన్మోహన్ రావు మృతి బాధాకరం

**భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి**



కోదాడ : :మే31( వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు నకరికంటి జగన్మోహన్ రావు ఆకస్మిక మరణం దిగ్భ్రాంతి కలిగించిందని, వారి మృతి తీరని లోటు అని భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం నకరికంటి జగన్మోహన్ రావు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి . భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ బొలిశెట్టి కృష్ణయ్య , బిజెపి రాష్ట్ర నాయకులు నూనె సులోచన వంగవీటి శ్రీనివాసరావు , పందిరి ఫౌండేషన్ అధ్యక్షులు షేకు శ్రీనివాసరావు , బిజెపి ఆర్టిఐ జిల్లా ఇన్చార్జి రవి , మున్సిపల్ కౌన్సిలర్ తీపిర్శెట్టి సుశీల రాజు , తదితరులు నివాళులర్పించారు..

## జనార్ధన చారి సేవలు అభినందనీయం

కోదాడ/ నడిగూడెం:: మే 31(వాయిస్ టుడే) నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా వృత్తిపట్ల నిబద్ధత ,అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్న నలను పొందిన వంగాల జనార్ధన చారి సేవలు అభినందనీయమని, కళాశాల



ప్రిన్సిపాల్ మన్నే సోమయ్య పేర్కొన్నారు. బుధవారం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన జనార్ధన చారి పదవీ విరమణ వీడ్కోలు అభినందన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శాలువతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పిచ్చిరెడ్డి ,శ్రీధర్, కృష్ణ ,మహేష్ ,ఈశ్వర్ ,వెంకన్న, రాజు, నాగరాజు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, కళాశాల యూ డి సి శాంతయ్య, ఉప్పలయ్య ,చారి రజియా ,రామయ్య ,ఉపేందర్ దాసు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ మే 31 (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ యూసుఫ్ గూడ డివిజన్ ఎల్ ఎన్ నగర్ బస్తీలో 22 లక్షల రూపాయలతో వేయుచున్న వాటర్ పైప్ లైన్ మరియు 17 లక్షల రూపాయల సెవరేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో స్తానిక కార్పొరేటర్ రాజకుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి సన్మానం

రహమత్ నగర్: డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన సయ్యద్ రష్వీద్దిన్ ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీలో గ్రూప్ ఉత్తమ పర్సంటేజ్ సాధించారు. సుల్తాన్ ఉలూమ్మ్ కాలేజీలో ఎంపీసీలో విద్యాభ్యాసం చేసిన ఆయనకు 98 సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థికి సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సలావుద్దీన్, ఆఫీస్, సోఫియాన్ పాల్గొన్నారు.



## బేగంపేట దర్గా పూజలు చేసిన ఎమ్మెల్యే చందర్..!

పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే): గోదావరిఖని. రామగుండం ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిలాలి బెగంపేట దర్గాలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక ప్రార్థనలు రామగుండం ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో కలకాలం జీవించాలని రామగిరి మండలంలోని బేగంపేట నవాబుపేట పీర్ పహాడ్ దర్గా బాబాకు బుధవారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పూల ప్రసాదాలతో పాటు చాదర్ సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజకవర్గంలోని ప్రజలు ఆరోగ్యంగా జీవించాలని బాబాను ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కెక్కర్ల రాజ్ కుమార్, ఈదునూరి శ్రీకాంత్, ఈదునూరి కిరణ్ కుమార్, నారాయణ గౌడ్, విజయమ్మ ఫౌండేషన్ సభ్యులు సిద్ధార్థ్ తదితరులున్నారు.



## నవగ్రహ, ఉరడమ్మ, మరియు గాలి పోచమ్మ, ప్రతిష్ఠా మహొత్సవానికి 50,000/- విరాళం అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు: జిన్నారం మండలం పెద్దమ్మగూడెం గ్రామంలో తేది 3-06-2023 నుండి 7-06-2023 వరకు జరగబోయే నవగ్రహ, బొడ్రాయి, లింగమయ్య, ఉరడమ్మ, మరియు గాలి పోచమ్మ, ప్రతిష్ఠా మహొత్సవానికి 50,000/- రూపాయలు విరాళం అందజేసిన లిపటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, మాజీ మండల్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, పెద్దమ్మగూడెం గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్

బొడుప్పల్, జూన్ 1 (వాయిస్ టుడే): బోడుప్పల్ మున్సిపల్ కోర్పోరెషన్ BJYM సెక్రటరీ సురేష్ యాదవ్ , NIN కాలనిలో నిర్మించిన నూతన ఇంటి గృహప్రవేశానికి హాజరైన కోర్పోరెటర్ శ్రీ జంగయ్య యాదవ్, యొగేష్ యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇది 2013కు ముందున్న భారత్ కాదు: మోర్గాన్

దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ చాలా రూపాంతరం చెందిందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ ఇనుమడించిందని కొనియాడింది. ఆసియా సహా ప్రపంచ వృద్ధి పథంలో భారత్ కీలకంగా మారిందని తెలిపింది.

భారత వృద్ధిపై సంశయాన్ని వ్యక్తం చేస్తున్నవారు 2014 తర్వాత వచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకోవడం లేదని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. భారత్ ఇంకా తన పూర్తిస్థాయి శక్తిసామర్థ్యాలను అందుకోలేకపోతోందని.. ఇక్కడి ఈక్విటీ మార్కెట్లు అధిక ధరల వద్ద చలిస్తున్నాయనే విమర్శలు వస్తున్నట్లు ప్రస్తావించింది. గత తొమ్మిదేళ్లుగా వ్యవస్థాగతంగా వచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లే ఇలాంటి విమర్శలు వస్తున్నాయని స్పష్టం చేసింది.




"ప్రస్తుతం ఉన్న భారత్ 2013లో ఉన్నదానితో పోలిస్తే చాలా భిన్నమైనది. 10 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో గణనీయమైన సానుకూల పరిణామాలతో ప్రపంచ వేదికపై భారత్ కీలక స్థానానికి చేరుకుంది. ఒక దశాబ్దం కంటే తక్కువ సమయంలోనే ఈ రూపాంతరం సాధ్యమైంది" అని మోర్గాన్ స్టాన్లీ తన నివేదికలో పేర్కొంది. కార్పొరేట్ పన్నును తగ్గించడం, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను పెంచడం కీలక సంస్కరణలని తెలిపింది. జీఎస్టీ వసూళ్లు పుంజుకోవడం, జీడీపీలో డిజిటల్ లావాదేవీల శాతం గణనీయంగా పెరగడం ఆర్థిక వ్యవస్థ క్రమబద్ధీకరణకు దోహదం చేసినట్లు పేర్కొంది.

లబ్ధిదారులకు నేరుగా నగదు బదిలీ, దివాలా స్మృతి చట్టం, అనువైన ద్రవ్యోల్బణ లక్ష్యం, ఎఫ్‌డీఐలపై దృష్టి, కార్పొరేట్ లాభాలకు ప్రభుత్వ మద్దతు, స్థిరాస్తి రంగానికి కొత్త చట్టం, బహుళజాతి సంస్థల సెంటిమెంటు పెరగడం భారత్‌లో వచ్చిన మరికొన్ని కీలక మార్పులని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. జీడీపీలో తయారీ, మూలధన వ్యయాల శాతం క్రమంగా పెరుగుతూ వచ్చినట్లు పేర్కొంది. ఎగుమతుల మార్కెట్ వాటా 2031 నాటికి రెండింతలై 4.5 శాతానికి చేరుతుందని తెలిపింది. ఈ కారణాల వల్లే కార్పొరేట్ సహా స్టాక్ మార్కెట్ మదుపర్ల లాభాలు పెరిగాయని చెప్పింది. అలాగే ప్రపంచ చమురు ధరల ప్రభావం కూడా స్టాక్ మార్కెట్లపై తగ్గిందని పేర్కొంది.

భారత్‌లో తలసరి ఆదాయం 2,200 డాలర్ల నుంచి 2032 నాటికి 5,200 డాలర్లకు పెరుగుతుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. ఇది దేశీయ వినిమయంపై సానుకూల పరిణామాలు ఉంటాయని పేర్కొంది. కాస్త ఆలోచించి చేసే కొనుగోళ్లు సైతం పెరుగుతాయని తెలిపింది. అలాగే 'ప్రస్తుత ఖాతా లోటు' క్రమంగా తగ్గుముఖం పడుతుందని పేర్కొంది.

జీడీపీలో కార్పొరేట్ లాభాల శాతం పెరుగుతోందని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. మరి కొన్నేళ్లలో అవి రెండింతలయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది. భారత ఈక్విటీలు గరిష్ఠాలకు చేరడానికి ఇదే కారణమని తెలిపింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం, 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు, కమొడిటీ ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థకు సవాల్ విసిరే అంశాలుగా ప్రస్తుతానికి కనిపిస్తున్నాయని వివరించింది.

## 'వర్క్ ఫ్రమ్ ఆఫీస్' నిబంధన.. అతిక్రమిస్తే చర్యలు తప్పవు!



కొవిడ్ ఆంక్షలు ముగిసిన తర్వాత అనేక ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రం హోమ్‌కు స్వస్తి పలుకుతున్నాయి. పలు సంస్థలు హైబ్రిడ్ విధానాన్ని అనుసరిస్తుండగా.. మరికొన్ని మాత్రం పూర్తిస్థాయిలో ఆఫీసు నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో భారత ఐటీ దిగ్గజ సంస్థ టీసీఎస్ కూడా వారంలో మూడు రోజుల పాటు ఆఫీసు నుంచే వర్క్ చేయాలనే నిబంధన తీసుకొచ్చింది. దీన్ని పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామంటూ ఉద్యోగులకు తాజాగా హెచ్చరికలు జారీ చేస్తోంది.

వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాలని తమ ఉద్యోగులకు టీసీఎస్ గత అక్టోబర్ నుంచే సూచిస్తోంది. అలా నెలకు 12రోజుల పాటు ఆఫీసు నుంచే వర్క్ చేయాల్సి ఉంటుంది. కానీ, కొందరు ఉద్యోగులు ఈ నిబంధనను పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో అలాంటి వారికి తాజాగా నోటీసులు పంపించడం మొదలుపెట్టిన టీసీఎస్.. రోస్టర్ ప్రకారం నిర్దేశించిన కార్యాలయానికి తక్షణమే వచ్చి రిపోర్టు చేయాలని సూచించింది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవని ఉద్యోగులకు జారీ చేసిన మెమోల్లో హెచ్చరించినట్లు సమాచారం.

ఇదే విషయంపై సంస్థ కూడా ఇటీవల స్పందిస్తూ.. 'గత రెండేళ్లుగా కంపెనీలో ఎంతో మంది కొత్తగా నియమితులయ్యారు. నేర్చుకోవడం, కలిసి పనిచేయడం, వృద్ధి చెందడం, తోటి ఉద్యోగులతో ఉల్లాసంగా గడపడంతోపాటు సంస్థలో పని వాతావరణం అలవరచుకోవడం కూడా వారికి ఎంతో ముఖ్యం. సంస్థకు చెందినవారమనే భావనతోపాటు కలిసి పనిచేసేతత్వానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది' అని పేర్కొంది.

## డిక్సన్ టెక్నాలజీస్‌తో షావోమి ఇండియా భాగస్వామ్యం




దిల్లీ: ఎలక్ట్రానిక్స్ తయారీదారు షావోమీ దేశీయ మార్కెట్‌ను పెంచుకోవడానికి, ఎగుమతుల కోసం స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేయడానికి డిక్సన్ టెక్నాలజీస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు బుధవారం ప్రకటించింది. తన మార్కెట్‌ను మరింత పెంచుకోవడానికి దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థల ద్వారా ఒక కాంపోనెంట్ ఎకోసిస్టమ్‌ను సెటప్ చేయడానికి ప్రయత్నిస్తోంది. డిక్సన్ నోయిడాలోని 3,20,000 చదరపు అడుగుల సదుపాయంలో ఆగస్టు-సెప్టెంబర్ నాటికి షావోమీ స్మార్ట్‌ఫోన్‌ల ఉత్పత్తిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ సప్లయ్ చైన్‌లో పవర్‌హౌస్‌గా మారేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా స్థానిక తయారీ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ప్రపంచ కంపెనీలను భారత్ ప్రోత్సహిస్తోంది. మొబైల్ ఖర్చులను తగ్గించడానికి ఫోన్ విడిభాగాలను స్థానికంగానే సేకరిస్తామని షావోమీ ఇండియా ప్రెసిడెంట్ బి.మురళీకృష్ణన్ తెలిపారు.

## మే నెలకు నష్టాలతో ముగింపు.. 18,550 దిగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాలతో ముగిశాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు కొనుగోళ్ల మద్దతు లభించలేదు. దీంతో నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఫలితంగా మే నెల సిరీస్‌కు మార్కెట్లు నష్టాలతో ముగింపు పలికాయి. అమెరికాలో అప్పుల పరిమితి పెంపు బిల్లు ఈరోజు రాత్రి ఓటింగ్‌కు రానుండడంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో అప్రమత్తత నెలకొంది. ఇదే మన మార్కెట్లపై కూడా ప్రభావం చూపింది. మరోవైపు గతకొన్ని రోజుల వరుస లాభాల నేపథ్యంలో కొన్ని కీలక కౌంటర్లలో ఈరోజు లాభాల స్వీకరణ కనిపించింది. అలాగే రేపు వీక్లీ ఆప్షన్స్ ఎక్స్‌పైరీ ఉండడం కూడా మార్కెట్లను ప్రభావితం చేసింది.

ఉదయం సెన్సెక్స్ 62,839.97 దగ్గర నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 62,876.77- 62,401.02 మధ్య కదలాడింది. చివరకు 346.89 పాయింట్ల నష్టంతో 62,622.24 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 18,594.20 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 18,603.90- 18,483.85 మధ్య ట్రేడైంది. చివరకు 99.45 పాయింట్లు నష్టపోయి 18,534.40 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఆరు పైసలు పతనమై 82.73 దగ్గర నిలిచింది.

## సోషల్ మీడియా యాప్‌లతో భద్రం.. వెలుగులోకి మరో కొత్త మాల్‌వేర్!




యూజర్ల డేటా కోసం సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాల్లో మాల్‌వేర్‌ను వ్యాప్తి చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం వరకు నకిలీ ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారా గెరిల్లా మాల్‌వేర్, దామ్ వైరస్‌లతో యూజర్ల ఫోన్లు హ్యాక్ చేసేందుకు ప్రయత్నించారు. దీనిపై జాతీయ సైబర్ సెక్యూరిటీ విభాగం సెర్ట్-ఇన్ యూజర్లను అప్రమత్తం చేసింది. దీంతో, హ్యాకర్లు డోగేరాట్ పేరుతో మరో కొత్త మాల్‌వేర్‌ను సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌ల ద్వారా యూజర్ల డివైజ్‌లలోకి ప్రవేశపెడుతున్నట్లు భారతీయ సైబర్ పరిశోధనా నిపుణులు వెల్లడించారు. దీని సాయంతో ఆర్థిక, బ్యాంకింగ్, బీమా, ఈ-కామర్స్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో పనిచేస్తున్న ముఖ్యమైన వ్యక్తుల డివైజ్‌లలోని సమాచారాన్ని హ్యాకర్లు లక్ష్యంగా ఎంచుకున్నారని బెంగళూరుకు చెందిన క్లౌడ్‌సెక్ సైబర్ పరిశోధన సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

యూట్యూబ్, నెట్‌ఫ్లిక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఓపెరా మినీ, టెలిగ్రామ్ వంటి పాపులర్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా యూజర్ల డివైజ్‌లలోకి ఈ మాల్‌వేర్‌ను ప్రవేశపెడుతున్నారని క్లౌడ్‌సెక్ వెల్లడించింది. డోగేరాట్ డివైజ్‌లలోకి ప్రవేశించిన తర్వాత యూజర్ అనుమతి లేకుండా రిమోట్ యాక్సెస్ ద్వారా ఫోన్ కాంటాక్ట్ లిస్ట్‌లోని నంబర్లకు స్పామ్ మెసేజ్‌లు పంపడంతోపాటు నగదు చెల్లింపులు, కాల్ రికార్డింగ్‌లు వినడం, ఫొటో/వీడియోలు తీసేందుకు హ్యాకర్లకు సాయపడుతుందని తెలిపింది. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల నుంచి వచ్చే డైరెక్ట్ మెసేజ్‌లు, వెబ్ లింక్‌ల పట్ల యూజర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు ఆఫర్ల పేరుతో కనిపించే ప్రకటనలపై క్లిక్ చేయొద్దని క్లౌడ్‌సెక్ హెచ్చరించింది. ఎప్పటికప్పుడు డివైజ్‌ల ఓఎస్‌ను అప్‌డేట్ చేసుకోవడంతోపాటు, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించడం మేలని సూచించింది.

## వినియోగదార్ల అనుమతి లేకుండా ఫోన్ నంబరు తీసుకోవద్దు

**రిటైలర్లకు చెప్పండి.. పరిశ్రమ సంఘాలకు కేంద్రం లేఖ**



దిల్లీ: వస్తువులు లేదా సేవల విక్రయం సమయంలో వినియోగదార్ల అనుమతులు లేకుండా వారి ఫోన్ నంబరు తీసుకోరాదని రిటైలర్లకు వినియోగదారు వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ సూచించారు. ఈ విషయాన్ని వ్యాపార/వాణిజ్య సంస్థలకు వివరించాలంటూ సీఐఐ, ఫిక్కీ, అసోచామ్, పీహెచ్‌డీసీసీఐ, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఆర్ఏఐ), కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్)లకు లేఖ రాశారు. విక్రయాలకు ఫోన్ నంబరును తప్పనిసరి చేయరాదని స్పష్టం చేశారు. ఏవైనా ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో, ఫోన్ నంబరు ఇవ్వాలంటూ వినియోగదార్లను పలు రిటైల్ సంస్థలు ఒత్తిడి చేస్తున్నాయంటూ నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్)కు పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. ఫోన్ నంబరు ఇవ్వకపోతే ఉత్పత్తి లేదా సేవల విక్రయానికి నిరాకరించడం లేదంటే రిఫండ్/మార్పిడికి అంగీకరించడం లేదని.. ఇది కన్జ్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్-2019 కింద హక్కుల ఉల్లంఘనే అని తెలిపారు. ఫోన్ నంబరు / వ్యక్తిగత సమాచారం ఇచ్చిన వారికి.. రిటైలర్ల నుంచి మార్కెటింగ్, ప్రచార సందేశాలు వెల్లువెత్తుతున్నాయని తమ దృష్టికి వచ్చినట్లు రోహిత్ తెలిపారు. ఈ పరిస్థితులపై వినియోగదార్ల వ్యవహారాల విభాగం ఆందోళన చెందుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్లాస్టో నుంచి 8 లేయర్ వాటర్ టాంక్

హైదరాబాద్: నీటి స్టోరేజ్ టాంక్‌లు, పైప్‌లు, శానిటరీ వస్తువులు తయారుచేసే ప్లాస్టో 8 లేయర్ల నీటి స్టోరేజి టాంక్‌ను బుధవారం మార్కెట్లోకి విడుదల చేసింది. వాటర్ స్టోరేజి టాంకుల్లో ఇది ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుందని కంపెనీ తెలిపింది. దృఢత్వం, దీర్ఘకాలిక మన్నిక ఉండేలా దీన్ని తయారుచేసినట్టు పేర్కొంది. ఇందులోని బహుళ లేయర్లు యువి రేడియేషన్, ఉష్ణోగ్రతల ఆటుపోట్ల నుంచి సంపూర్ణ రక్షణ కలిగిస్తాయని కంపెనీ తెలిపింది.




## మూడో వంతుకు తగ్గిన ట్విటర్ విలువ: ఫిడెలిటీ

వాషింగ్టన్: గత ఏడాది కార్పొరేట్ ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన అంశాల్లో ట్విటర్ కొనుగోలు ఒకటి. బిలియనీర్ ఎలాన్ మస్క్ ఈ కంపెనీని 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్నారు. కానీ, దాని విలువ ఇప్పుడు కొన్న మొత్తంలో మూడో వంతుకు పడిపోయినట్లు ప్రముఖ ఆర్థిక సంస్థ ఫిడెలిటీ తెలిపింది. ఈ ఫిడెలిటీకి స్వయంగా ట్విటర్‌లో ఈక్విటీ వాటాలున్నాయి.

ట్విటర్‌ను తాను చాలా ఎక్కువ ధర పెట్టి కొన్నానని స్వయంగా ఎలాన్ మస్క్ గతంలో అన్నారు. ఇటీవల ఓ సందర్భంలో మాట్లాడుతూ.. ట్విటర్ విలువ తాను కొన్న మొత్తంలో సగం కూడా ఉండదని బాహాటంగానే చెప్పారు. తాజాగా ఫిడెలిటీ అదే చెప్పింది. అయితే, ట్విటర్ విలువను ఎలా లెక్కగట్టారనే విషయాన్ని మాత్రం ఫిడెలిటీ వెల్లడించలేదు. ఫిడెలిటీ తొలుత ట్విటర్‌లోని తమ వాటాల విలువను కొన్న ధరతో పోలిస్తే గత నవంబరులో 44 శాతానికి తగ్గించింది. డిసెంబరు, ఫిబ్రవరిలో వాటాల విలువ మరింత తగ్గినట్లు తెలిపింది. మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేసే నాటికే కంపెనీ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. మస్క్ చేతికి వచ్చిన తర్వాత అవి మరింత ఎక్కువయ్యాయి. ట్విటర్‌లో ఆయన చేసిన మార్పుల నేపథ్యంలో కొన్ని కంపెనీలు వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ఆపేశాయి. దీంతో అడ్వర్‌టైజ్‌మెంట్‌ల ద్వారా వచ్చే ఆదాయం 50 శాతానికి పడిపోయిందని మస్క్ స్వయంగా అప్పట్లో ప్రకటించారు.

తగ్గిన ఆదాయాన్ని పూడ్చుకోవడం కోసం ఎలాన్ మస్క్ ట్విటర్‌లో అనేక మార్పులు చేశారు. బ్లూ సబ్‌స్క్రిప్షన్‌ను తీసుకొచ్చారు. కానీ, ఇప్పటి వరకు అవేవీ పెద్దగా ఫలితాలిచ్చినట్లు కనిపించడం లేదని కార్పొరేట్ నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ విలువ భారీగా పడిపోయినట్లు ఫిడెలిటీ తెలిపింది. ట్విటర్ కొనుగోలు కోసం మస్క్ స్వయంగా 25 బిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. ఆ పెట్టుబడి విలువ ఇప్పుడు 8.8 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు ఫిడెలిటీ తెలిపింది.

## 'సరిహద్దు'ల్లో 40-50 ఎఫ్‌డీఐ ప్రతిపాదనలు వెయిటింగ్!




దిల్లీ: కరోనా సమయంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో తీసుకొచ్చిన నిబంధనలు పొరుగు దేశాల నుంచి రావాల్సిన కొన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నిలిచిపోయాయి. ఇలా దాదాపు 40-50 ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత్‌తో సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరి చేస్తూ 2020లో ప్రభుత్వం చేసిన తీసుకొచ్చిన నిబంధనలే ఇందుకు కారణం.

కరోనా మహమ్మారి సమయంలో అవకాశవాద స్వాధీనాలను నివారించేందుకు ఎఫ్‌డీల విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. దీని ప్రకారం దేశంతో సరిహద్దు పంచుకుంటున్న దేశాలైన చైనా, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మయన్మార్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు భారత ప్రభుత్వ ముందుస్తు అనుమతి తప్పనిసరి. ఏ రంగంలో పెట్టుబడులు పెట్టాలన్నా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సిందే. దీంతో వివిధ రంగాలకు చెందిన 40-50 ఎఫ్‌డీఐ ప్రతిపాదనలు సెక్యూరిటీ, పొలిటికల్ క్లియరెన్స్ కోసం ఆగిపోయాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నిబంధనలు సడలించే ఉద్దేశమేదీ ప్రభుత్వానికి ప్రస్తుతానికి లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి ఈ ప్రతిపాదనలకు మూడు నెలల్లో ప్రభుత్వం ఆమోదం తెలపాలి. కానీ, దాదాపు 7 నెలల వరకు సమయం పడుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

### ఎంజీ విషయంలో జరిగిందిదే..

ఎంజీ మోటార్ ఇండియా విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఎంజీ మాతృ సంస్థ అయిన చైనాకు చెందిన SAIC మోటార్ కార్పొరేషన్ నుంచి నిధులు సమీకరించేందుకు ఆ కంపెనీ ప్రయత్నించి భంగపడింది. ఈ పెట్టుబడులకు భారత ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడంతో ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాలను ఆ కంపెనీ ప్రస్తుతం అన్వేషిస్తోంది. కార్యకలాపాల విస్తరణ కోసం స్థానిక పెట్టుబడిదారులను ఆశ్రయిస్తోంది.

### ఎంజీ మోటార్‌లో వాటా విక్రయం.. రేసులో రిలయన్స్, హీరో గ్రూప్!

గత ఆర్థిక సంవత్సరంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 16 శాతం మేర తగ్గాయి. 2021-22లో 84.83 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ పెట్టుబడులు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 70.97 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ముఖ్యంగా ఆటోమొబైల్, కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో పెట్టుబడులు క్షీణించడమే ఇందుకు కారణం. మరోవైపు 'సరిహద్దు' నిబంధన తీసుకొచ్చాక 2020 నుంచి 2023 మార్చి వరకు చైనా నుంచి 2.5 బిలియన్ డాలర్లు మేర విదేశీ పెట్టుబడులు వచ్చాయి. బంగ్లాదేశ్ నుంచి 0.076 మిలియన్ డాలర్లు, నేపాల్ నుంచి 3.31 మిలియన్ డాలర్లు, మయన్మార్ నుంచి 9 మిలియన్ డాలర్లు, అఫ్గానిస్థాన్ నుంచి 2.57 మిలియన్ డాలర్ల చొప్పున పెట్టుబడులు వచ్చాయి.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం 1 జూన్ 2023

# గుంటూరు కారం దట్టించి



మహేష్-త్రివిక్రమ్ హ్యాట్రిక్ ఫిల్మ్ కి 'గుంటూరు కారం' అనే శక్తివంతమైన టైటిల్ పెట్టారు. టైటిల్ ని బట్టి చూస్తే, ఇది గుంటూరు నేపథ్యంలో రూపొందుతోన్న యాక్షన్ ఫిల్మ్ అని అర్థమవుతోంది. టైటిల్ ని వెల్లడిస్తూ విడుదల చేసిన 'మాస్ స్ట్రైక్' అంచనాలకు మించి ఉంది. మహేష్ చిటికెతో గ్లింప్స్ ప్రారంభమైంది. కర్రసాముతో రౌడీ గ్యాంగ్ ని చితక్కొడుతూ ఆయన అదిరిపోయే ఎంట్రీ ఇచ్చారు. గళ్ళ చొక్కా ధరించి, తలకి ఎర్ర కండువా చుట్టుకొని ఉన్న మహేష్ సరికొత్త లుక్ ఆకట్టుకుంటోంది. మహేష్ ని మునుపెన్నడూ చూడని మాస్ అవతార్ లో త్రివిక్రమ్ చూపించబోతున్నారని స్పష్టమైంది. నోటిలో నుంచి బీడీని తీసి, దానిని స్టైల్ గా వెలిగించి "ఏంది అట్టా చూస్తున్నావు.. బీడీ 3ణ లో కనపడుతుందా" అంటూ తనదైన శైలిలో డైలాగ్ చెప్పి ఎప్పటిలాగే ఫిదా చేశారు మహేష్. భారీ బ్లాస్ట్ తో జీప్ గాల్లో ఎగరగా, మహేష్ తన కాలి దుమ్ముని దులుపుకొని నడుస్తున్నట్లుగా వీడియోని ముగించిన తీరు మెప్పిస్తోంది. అలాగే తమన్ నేపథ్యం సంగీతం కట్టిపడేసేలా ఉంది. మొత్తానికి 'మాస్ స్ట్రైక్' చూస్తుంటే కేవలం మహేష్ బాబు అభిమానులకు మాత్రమే కాదు, మాస్ అభిమానులు అందరూ కన్నుల పండుగలా ఉంది!!



## ఆ రెండే నా మైండ్‌లో ఉండేవి.. రీ ఎంట్రీపై మీరా జాస్మిన్ కామెంట్స్

'అమ్మాయి బాగుంది' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, తొలి ప్రయత్నంలోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు మీరా జాస్మిన్. ఆ తర్వాత 'గుడుంబా శంకర్', 'భద్ర', 'రారాజు', 'మహారథి', 'బంగారు బాబు' తదితర చిత్రాలతో మెప్పించిన ఆమె.. చివరిగా 2013లో వచ్చిన 'మోక్ష' సినిమాలో కనిపించారు. మాలీవుడ్, కోలీవుడ్‌ల్లో బిజీగా ఉన్న ఆమె పదేళ్ల విరామం అనంతరం తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. రీ ఎంట్రీలో ఆమె నటించిన తొలి సినిమా 'విమానం' . ఈ చిత్రం జూన్ 9 విడుదలకాబోతున్న సందర్భంగా మీరా జాస్మిన్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక వీడియో పంచుకున్నారు. "చాలా రోజుల తర్వాత మీ మందుకు వస్తున్నా. 'విమానం' కథ నాకు బాగా నచ్చింది. దాన్ని విన్న తర్వాత దేని గురించీ నేను ఆలోచించలేదు. ఈ సినిమా స్టోరీ, అందులోని క్యారెక్టర్లు మాత్రమే నా మైండ్‌లో ఉండేవి. నేను విమానాన్ని ఎంపిక చేసుకున్నానా లేదా నన్నే 'విమానం' ఎంపిక చేసుకుందో నాకు అర్థంకావట్లేదు. ఈ సినిమా ద్వారా నేను పొందిన అనుభూతిని మీరూ పొందుతారని ఆశిస్తున్నా" అని మీరా జాస్మిన్ ప్రేక్షకులనుద్దేశించి ఆ వీడియోలో మాట్లాడారు.


సముద్రఖని ప్రధాన పాత్రలో దర్శకుడు శివ ప్రసాద్ యానాల తెరకెక్కించిన చిత్రమే 'విమానం'. మీరా జాస్మిన్‌తోపాటు అనసూయ, రాహుల్ రామకృష్ణ, మాస్టర్ ధ్రువన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తండ్రీ కొడుకుల అనుబంధాల నేపథ్యంలో అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందింది. ఇందులో సముద్రఖని అంగ వైకల్యంతో బాధపడే వీరయ్య అనే మధ్యవయసున్న తండ్రి పాత్ర పోషించారు. విమానం ఎక్కాలన్న తన కొడుకు కలను నిజం చేసేందుకు ఆయన ఏం చేశాడన్నది ఆసక్తికరం.




## ప్రభాస్ 'ప్రాజెక్ట్ -కె'లో మరో స్టార్ హీరో.. వైరలవుతోన్న న్యూస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా 'ప్రాజెక్ట్ – కె'. భారీ తారాగణంతో రూపొందుతోన్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఇందులో అమితాబ్ బచ్చన్ లాంటి అగ్ర నటులు నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరలవుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌లో మరో స్టార్ హీరో కూడా భాగం కానున్నట్లు తెలుస్తోంది.

ప్రముఖ నటుడు కమల్ హాసన్ 'ప్రాజెక్ట్ – కె'లో కీలక పాత్రలో కనిపించనున్నారట. ఈ సినిమాలో కమల్ పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండనుందని టాక్ వినిపిస్తోంది. ఈ అగ్ర నటుడు విలన్ పాత్రలో కనిపించి షాక్ ఇవ్వనున్నారని కొందరు నెటిజన్లు అంటున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రాలేదు కానీ.. విషయం మాత్రం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. ప్రభాస్ సరసన దీపికా పదుకొణె నటించిన ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మునుపెన్నడు చూడని భారీ దృశ్యరూప చిత్రంగా, అతిపెద్ద యాక్షన్ థ్రిల్లర్‌గా 'ప్రాజెక్ట్ కె' ను తెరకెక్కించే పనిలో దర్శక నిర్మాతలు ఉన్నారట. ఇక ప్రస్తుతం ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమాలోని రెండో పాటను విడుదల చేయగా అది మంచి ప్రేక్షకాదరణ పొందింది. ఈ సినిమా జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు ప్రభాస్ 'సలార్'లోనూ నటిస్తున్నారు.



## ప్రస్తుతానికి సినిమాలు చేయాలని లేదు

### ఆమిర్ ఖాన్

ప్రస్తుతానికి తాను సినిమాల్లో నటించాలనుకోవడం లేదని బాలీవుడ్ స్టార్‌హీరో ఆమిర్‌ఖాన్ వెల్లడించారు. అందుకే, కొంతకాలం నుంచి వర్క్ లైఫ్‌కు దూరంగా ఉన్నట్లు తెలిపారు. 'క్యారీ ఆన్ జట్టా 3' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన కెరీర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "లాల్ సింగ్ చడ్డా' తర్వాత నేను ఏ సినిమాలో నటిస్తున్నానో తెలుసుకోవాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు. వాళ్లందరికీ చెప్పేది ఒక్కటే.. తదుపరి ప్రాజెక్ట్ విషయంలో ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతానికి కుటుంబంతో సరదాగా సమయాన్ని గడపాలనుకుంటున్నా. ఆ విషయంలో నేనెంతో సంతోషంగా ఉన్నాను. ఎమోషనల్‌గా సిద్ధమైన తర్వాత తప్పకుండా సినిమా చేస్తాను" అని ఆమిర్ వివరించారు.

ఇక ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న కపిల్ శర్మని ఉద్దేశిస్తూ.. "కపిల్ అంటే నాకెంతో ఇష్టం. ఈ మధ్యకాలంలో ఆయన కామెడీ షోని చూస్తున్నా. అది నాకెంతో నచ్చింది. ఆయనకు అభిమానిని అయిపోయా. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడం ఎంతో కష్టమైన పని" అని చెప్పారు.

# నందమూరి మోక్షజ్ఞ వచ్చేస్తున్నాడు!



నందమూరి అభిమానులకు అదిరిపోయే శుభవార్త వచ్చేలా కనిపిస్తుంది. బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ త్వరలోనే ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తుంది. ఎప్పుడూ ఇలాగే ఉంటారు.. కానీ ఒక్కసారి కూడా అది నిజం కాదు అనుకోవచ్చు. కానీ ఈసారి నిజమైన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే బాలకృష్ణ వారసుడు ఎంట్రీ గురించి ఈమధ్య ఎక్కువగా ఆలోచిస్తున్నాడు. దానికి తోడు కథా చర్చలు కూడా జరుపుతున్నాడు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు దర్శకులు మోక్షజ్ఞ కోసం బాలయ్య దగ్గర కథలు చెప్పినట్టు తెలుస్తుంది. అందులో దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా ఉన్నాడు. అన్నింటికీ మించి కొడుకు ఫ్యూచర్ కోసం ప్రత్యేకంగా పూజలు చేయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాలతో పాటు రాజకీయాల్లో కూడా బిజీగా ఉన్నాడు బాలకృష్ణ. వచ్చే ఎన్నికల నాటికి మోక్షజ్ఞ సినిమా లాంచ్ చేసి 2024 లో విడుదల చేయాలని బాలయ్య ప్లాన్. ఇక దానికి ముందే తను కూడా రెండు సినిమాలు చేయాలనుకుంటున్నాడు బాలకృష్ణ. ప్రస్తుతం ఆయన అనిల్ రావిపూడి దర్శకత్వంలో నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా పూర్తయింది. దసరాకు ఈ సినిమా విడుదల కానుంది. ఇందులో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శ్రీలీల బాలయ్య కూతురుగా నటిస్తోంది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.



## 29 ఏళ్ల ప్రేయసితో.. నాలుగో బిడ్డకు తండ్రి కాబోతున్న 83 ఏళ్ల స్టార్ నటుడు

హాలీవుడ్ ప్రముఖ స్టార్, 'ది గాడ్ ఫాదర్' సిరీస్ నటుడు ఆల్ పాసినో 83 ఏళ్ల వయసులో నాలుగో బిడ్డకు తండ్రి కాబోతున్నాడు. తన 29 ఏళ్ల ప్రేయసి, చిత్ర నిర్మాత నూర్ అల్ఫాల్లా ప్రస్తుతం ప్రెగ్నెంట్ అని తెలుస్తోంది. మరో నెల రోజుల్లో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆల్ పాసినో– నూర్ మధ్య కరోనా సమయంలో పరిచయం ఏర్పడింది. 2022 ఏప్రిల్ నుంచి ఇద్దరూ డేటింగ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. కాగా, ఆల్ పాసినోకు ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఉన్నారు. మాజీ ప్రియురాలు, యాక్టింగ్ కోచ్ జాన్ టారెంట్ తో ఓ కుమార్తెకు తండ్రయ్యాడు. ప్రస్తుతం ఆ కుమార్తె వయసు 33 ఏళ్లు. అనంతరం 1997 నుంచి 2003 వరకు బెవర్లీ డి ఏంజెలోతో కలిసి ఉన్నాడు.